




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ








| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 2 | ది. 29-3-2026 | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 2 | Date : 29-3-2026 | Sunday | Pages : 8 | Rs.1/- |



# అమరావతి అజేయం... అజరామరం



- ఆంధ్రప్రదేశ్‌కు అమరావతే ఆత్మ
- ఎవరూ టచ్ చేయలేరు... ఇంచ్ కూడా కదల్చలేరు
- దేశం గర్వించేలా భవిష్యత్ నగరంగా రాజధాని నిర్మాణం
- రాష్ట్ర కోసం భూములిచ్చిన రైతులకు పాదాభివందనం
- రాజధానిపై రోజుకో మాటతో జగన్‌ది ఊసరవెల్లి రాజకీయం
- అమరావతికి చట్టబద్ధత కోరుతూ శాసనసభలో తీర్మానం ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించిన శాసన సభ

**అమరావతి,మార్చి 28 (వార్తాప్రభ) :** అమరావతే ఆంధ్రప్రదేశ్ ఆత్మ అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. అమరావతి అజేయం.. అద్భుతం.. అజరామరం అని, అమరావతితోనే తెలుగు వైభవమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. శాశ్వత రాజధానిగా అమరావతికి చట్ట భద్రత కల్పించాలని కేంద్రాన్ని కోరుతూ శాసన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానానికి మద్దతు పలికిన శాసన సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియచేశారు. రాజధానిని ఎవరూ టచ్ చేయలేరని, ఇంచ్ కూడా కదిలించలేరని అన్నారు. ఏపీకి ఒక్కటే రాజధాని అని, అది అమరావతి మాత్రమేని పునరుద్ఘాటించారు.

**అవే కుట్రలు..కుతంత్రాలు..** రాజధానిపై వైసీపీ బుద్ధి ఇంకా మారలేదని, గతంలో చేసిన కుట్రలు, కుతంత్రాలకు పాల్పడుతూనే ఉందని ముఖ్యమంత్రి ఆక్షేపించారు. దీనిపై సీఎం మాట్లాడుతూ...'రాజ్యాంగంలో రాజధాని అనే పేరే లేదంటారు. వీళ్లకు ఏమైనా ప్రత్యేకమైన రాజ్యాంగం ఉందా? రాజారెడ్డి రాజ్యాంగాన్ని వీళ్లు అనుసరిస్తారు. దేశం అనుసరించేది అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే. విభజన అనంతరం రాష్ట్రానికి రాజధాని విజయవాడ-గుంటూరు మధ్య ఏర్పాటు చేయాలని 46 శాతం మంది కోరుకున్నట్టు శివరామకృష్ణన్ కమిటీ స్పష్టంగా చెప్పింది. అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తూ వివిధ జాతీయ స్థాయి సంస్థలను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేశాం. ప్రతిపక్షంలో ఉన్న వ్యక్తి బేషరతుగా రాజధానిగా అమరావతికి మద్దతు ఇస్తున్నామని గతంలో చెప్పాడు. కానీ ఇప్పుడు రోజుకో మాటతో ఊసరవెల్లి రాజకీయాలు చేస్తున్నాడు. టెక్నాలజీ అందుబాటులో ఉన్న రోజుల్లోనూ రాజకీయ విన్యాసాలు చేస్తున్నాడు. వంద ఎకరాలు తీసుకుని భవనాలు కట్టేసి రాజధాని అని చెప్పేయవచ్చు. కానీ రాష్ట్రానికి ఆర్థిక వనరులు సమకూరేలా ఓ ప్రాంతం ఉండాలని ఆలోచించాను. ఈ ప్రాంతాంలోని రైతులను సంప్రదించడంతో 58 రోజుల్లోనే 34 వేల ఎకరాలను రైతులు త్యాగం చేశారు. రాష్ట్రం కోసం రాజధానికి భూములు ఇచ్చిన రైతులకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నా. రాజధాని పట్ల కుట్రలు చేసిన కొందరు వ్యక్తులు తోటలకు నిప్పు పెట్టారు. రుణాలను అడ్డుకునేందుకు ప్రపంచ బ్యాంకుకు ఈ మెయిళ్లు పంపించారు. కానీ పవిత్రమైన మట్టి, నీరుతో ఈ ప్రాంతాన్ని పునీతం చేశాం. అందుకే ఇది శాశ్వతంగా నిలుస్తుంది. అమరావతి నిర్మాణ బాధ్యతను పార్లమెంటు తీసుకుంటుందని ప్రధాని కూడా భరోసా ఇచ్చారు. రైతులు ఇచ్చింది కేవలం భూములు మాత్రమే కాదు రాష్ట్రానికి భవిష్యత్తు ఇచ్చారు. సెల్ఫ్ సస్టైయినబుల్ ప్రాజెక్టుగా అమరావతి నిర్మితం అవుతుందని చెప్పాం.. అదే జరిగి తీరుతుంది' అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.



**బ్లూ, గ్రీన్ నగరంగా నిర్మితం..** 'రాజధాని ప్రాంతంలో అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రధాని వచ్చిన సమయంలో ఓమారు, ఆ తర్వాత మరోమారు, రెండు రోజుల క్రితం అగ్ని ప్రమాదాలు జరిగాయి. ఇలాంటి ఘటనలపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరిస్తున్నాను. హైదరాబాద్, అమరావతి రెండు నగరాలు అభివృద్ధికి చిరునామాలుగా మారాలి. భవిష్యత్ నగరంగా అమరావతి బ్లూ, గ్రీన్ సిటీగా నిర్మితం అవుతుంది. దేశం గర్వించేలా అమరావతిని నిర్మించి తీరుతాం. రాజధాని ఒకటే..కానీ అభివృద్ధి మాత్రం అన్ని ప్రాంతాలకూ విస్తరిస్తాం. మూడు రీజియన్లుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాం. విశాఖ, అమరావతి, తిరుపతి రీజియన్లు విస్తృతంగా అభివృద్ధి అవుతాయి' అని సీఎం అన్నారు.

**రాజధానులు కోల్పోతూ వచ్చాం..** 'కృష్ణా- గోదావరి నదుల మధ్య ప్రాంతాన్ని అమరావతిని రాజధానిగా చేసుకుని శాతవాహన రాజులు పరిపాలించారు. బ్రిటిష్ మ్యూజియంలోనూ అమరావతి గ్యాలరీ ఆనాటి చరిత్రను స్పష్టంగా చెప్తోంది. అంతటి ప్రాచీన, ఘన చరిత్ర మన తెలుగు జాతిది. సంస్కృతీ సంప్రదాయాలతో విలసిల్లిన తెలుగునేల ఇది. బ్రిటిష్ వారు వచ్చాక పరిస్థితులు మారాయి. 200 ఏళ్ల పాటు మద్రాస్ ప్రెసిడెన్సీలో తెలుగు ప్రాభవం కోల్పోయాం. ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చాకే మద్రాసీల నుంచి ఆంధ్రులుగా మనకు వచ్చింది. పొట్టిశ్రీరాములు ప్రాణ త్యాగంతో తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏపీ అవతరించింది. మొదట కర్నూలుకు, ఆ తర్వాత హైదరాబాద్‌కు రాజధాని మారింది. ఇప్పుడు అమరావతికి మార్చుకున్నాం. రాజధానులు కోల్పోవటంతో పాటు విమర్శలు, వివక్ష, అవమానాలు భరిస్తూనే వచ్చాం. 1953లో ఆంధ్రరాష్ట్రం, 1956లో ఆంధ్రప్రదేశ్, 2014లో మ-రోమారు మన రాష్ట్ర అవతరణ తేదీలు మారాయి. మన ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం ఏది చేసుకోవాలో తెలీని గందరగోళం నెలకొంది. పొట్టి శ్రీరాములు ఆత్మార్పణం చేసిన రోజును స్మృతీ దినంగా జరుపుకుంటున్నాం' అని సీఎం చంద్రబాబు అన్నారు.

**మోస్ట్ లివబుల్ సిటీగా అమరావతి..** '1991లో వచ్చిన ఆర్థిక సంస్కరణల్ని అందిపుచ్చుకున్నాం. 2020 విజన్ డాక్యుమెంట్ తయారు చేసుకున్నాం.

# అమరావతికి అనుకూలమో, వ్యతిరేకమో జగన్ సమాధానం చెప్పాలి

- కీలకమైన సమావేశం జరుగుతుంటే బెంగళూరులో ఏంచేస్తున్నారు?
- ఇది వ్యక్తిగతమైంది కాదు. 5కోట్ల ఆంధ్రులకు సంబంధించిన విషయం
- రాజధాని అమరావతే అని అబద్ధం చెప్పి సీఎం అయి మూడుముక్కలాట ఆడారు
- అమరావతి రైతులు, ఆంధ్రరాష్ట్ర ప్రజలకు జగన్ క్షమాపణలు చెప్పాలి
- అమరావతి తీర్మానంపై శాసనసభలో విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేష్ ఉద్వేగభరిత ప్రసంగం

**అమరావతి,మార్చి 28 (వార్తాప్రభ) :** అమరావతి: అమరావతికి, ఆంధ్రప్రదేశ్ కు అనుకూలమో, వ్యతిరేకమో జగన్మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ డిమాండ్ చేశారు. అమరావతిపై తీర్మానం చేసేందుకు శనివారం నిర్వహించిన ప్రత్యేక అసెంబ్లీ సమావేశంలో మంత్రి ఉద్వేగంగా ప్రసంగించారు. --మనందరం అమరావతి రైతులకు శిరస్సు వంచి నమస్కరించాలి. అమరావతి రైతుల త్యాగం వల్లే మనమంతా ఇక్కడ కూర్చున్నాం. ఈ సమావేశం చరిత్రలో నిలిచిపోతుంది. 5కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు శాశ్వత పునాది వేసి, వారి కలలను సాకారం చేసే సమావేశమిది. 5కోట్ల ఆంధ్రుల ఆశలకు రెక్కలు తొడిగే సమావేశమిది. ఇది కేవలం ఒక తీర్మానం కాదు...చరిత్రకు సాక్ష్యం. ఆనాడు పొట్టి శ్రీరాములు గారు భాషా ప్రయుక్త రాష్ట్రం కోసం చేసిన ప్రాణత్యాగం వల్లే కర్నూలు రాజధానిగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది. వివిధ కారణాల వల్ల మూడేళ్ల తర్వాత తెలంగాణా, ఆంధ్ర కలిసి హైదరాబాద్ రాజధానిగా ముందుకు నడిచాం. 58సంవత్సరాలు తెలుగువారందరూ కలసికట్టుగా హైదరాబాద్ ను అభివృద్ధి చేశారు.నేను కూడా పుట్టిపెరిగింది హైదరాబాద్ లోనే. హైదరాబాద్ లో ప్రతి గల్లీ నాకు తెలుసు. మనందరికీ ఆ ప్రాంతంతో ఒక ఎమోషనల్ ఎటాచ్ మెంట్ ఉంది. ఐటి,



ఫార్మా, ఫైనాన్సియల్ సర్వీసెస్ తదితర రంగాల్లో పెద్దఎత్తున చంద్రబాబు పెట్టుబడులు తెచ్చి, హైదరాబాద్ ను అభివృద్ధి చేయడం మనమంతా కళ్లారా చూశాం. ము-ఖ్యమంత్రి గారు మొదటిసారి ప్రమాణ స్వీకారం చేసినపుడు నేను 8వతరగతి చదువుతున్నాను. ఆనాడు విజన్ -2020 అంటే చాలామంది ఎగతాళి చేశారు. ఈరోజు మనం దానిని సాధించుకున్నాం. ప్రపంచమంతా మనవైపు చూసేవిధంగా సైబరాబాద్‌ను నిర్మించుకోగలిగాం. అప్పుడు ఆంధ్రరాష్ట్రం శరీరమైతే హైదరాబాద్ గుండెగా నిలబడింది. అందరం కలసికట్టుగా చెమటోడ్చి హైదరాబాద్ ను అభివృద్ధి చేసుకున్నాం. ఆనాడు మెజారిటీ సభ్యులు, ప్రజలు రాష్ట్రాన్ని విభజించవద్దని కోరారు. అయినా పార్లమెంటులో టివిలు కట్ చేసి, చర్చలేకుండా రాష్ట్రాన్ని అడ్డగోలుగా విభజించారు. మన అభిప్రాయం తెలుసుకోకుండా విభజన చేశారన్న బాధ ఇప్పుడు కూడా మనందరిలో ఉంది. ఒక ప్రాంతానికి రాజధాని, అసెంబ్లీ, సచివాలయం, మంత్రుల క్వార్టర్స్ అన్నీ ఉన్నాయి. మరొక రాష్ట్రానికి రాజధాని ఏదో కూడా చెప్పలేదు. ఆనాటి బిల్లు వల్ల ఈరోజు కూడా మనందరం ఇబ్బంది పడుతున్నాం. షెడ్యూలు 9,10 సమ-స్యలను ఇప్పటికీ పరిష్కరించలేదు. అత్యంత నాసిరకం భవనాలను ఆనాడు మనకు ఇచ్చారు. అతి దారుణమైన భవనాలను ఆంధ్రప్రదేశ్ కు కేటాయించారు. ఇలాంటి పరిస్థితుల్లో మన ప్రయాణాన్ని ప్రారంభించాం. ఒక్క మాటలో చెప్పాలంటే కట్టుబట్టలతో మెడబట్టి బయటకు గెంటేశారన్న ఫీలింగ్ ఈరోజుకు కూడా నాలో ఉంది. 16వేల కోట్ల లోటు బడ్జెట్ తో ఆనాడు ఆంధ్రరాష్ట్రాన్ని ఏర్పాటుచేశారు. శాసనసభ కూడా హైదరాబాద్ లో ఉండేది.

# అసెంబ్లీలో అమరావతి తీర్మానం వేళ పవన్ కల్యాణ్ భావోద్వేగ ప్రసంగం

**అమరావతి,మార్చి 28 (వార్తాప్రభ) :** రాష్ట్ర విభజన జరిగిన కొత్తలో చంద్రబాబును కలిసినప్పుడు, "టెంట్ వేసుకునైనా ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేద్దాం" అని ఆయన అన్న మాటలు తనను ఎంతగానో ప్రభావితం చేశాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గుర్తుచేసుకున్నారు. అనుభవ జ్ఞుడైన నేత చేతిలో రాష్ట్రం ఉంటేనే భవిష్యత్తు బాగుంటుందనే ఉద్దేశంతోనే, 2014లో ఎటువంటి షరతులు లేకుండా తాను మద్దతు ఇచ్చానని ఆయన స్పష్టం చేశారు. చంద్రబాబు ఒక బలమైన ఆశావాదిలా పనిచేశారని కొనియాడారు. సాధారణంగా భూసేకరణ అంటే ఎన్నో గొడవలు, అడ్డంకులు ఉంటాయని, కానీ అమరావతి కోసం రైతులు ఎటువంటి గొడవలు లేకుండా స్వచ్ఛందంగా భూములివ్వడం ఒక గొప్ప విషయమని పవన్ పేర్కొన్నారు. రాజధాని కోసం భూములిచ్చిన వారందరికీ న్యాయం చేసేలా అప్పట్లోనే అడుగులు పడ్డాయని ఆయన వివరించారు. 2019లో ప్రభుత్వం మారిన తర్వాత అమరావతిపై అభాండాలు వేశారని, రాజధాని మహిళా రైతులను రోడ్లపై దారుణంగా కొట్టారని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడూ ఇల్లు వదిలి బయటకు రాని ఆడవాళ్లు సైతం రాజధాని కోసం రోడ్డుపైకి వచ్చి పోరాడాల్సిన దుస్థితి కల్పించారని మండిపడ్డారు. గత పాలనలో చట్టసభల్లో దాడులు జరిగాయని, ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబుకే రక్షణ లేని 'యుద్ధ వాతావరణం' ఉండేదని ఆయన గుర్తుచేశారు. రాష్ట్రాన్ని విభజించినప్పుడు కాంగ్రెస్ బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిందని, దాని వల్లే ఇప్పటికీ రాజధాని కోసం కొట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని పవన్ విమర్శించారు. "తెలంగాణ, ఆంధ్ర వేర్వేరు అనే భావన మాకు ఎప్పుడూ లేదు.. మా దృష్టిలో తెలుగు నేల ఒక్కటే" అని ఆయన ప్రకటించారు. అమరావతికి కల్పిస్తున్న ఈ చట్టబద్ధత భవిష్యత్తు తరాలకు ఒక భరోసా అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



## గ్రామ పంచాయితీ కార్యాలయం, చెరుకుమిల్లి
## టెండరు ప్రకటన

**ఆర్.ఓ.సి.నెం. 3/2026** **తేది. 28-03-2026**

కృష్ణాజిల్లా, కృత్తివెన్ను మండలం, చెరుకుమిల్లి గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం 2026-27 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది.01.04.2026 నుండి 31.03.2027 వ తేది వరకు) కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.సదరు టెండర్లు ది.31-03-2026 వ తేది మధ్యాహ్నం 1.00 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ,వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.500/- |
| 2) | ట్యాంక్ ఆపరేటర్‌గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.500/- |
| 3) | పారిశుధ్య నిర్వహణ పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.500/- |

నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

**సం/- శ్రీమతి పట్టపు కృపావేణి**
**సర్పంచ్**
**గ్రామ పంచాయితీ-చెరుకుమిల్లి**

**సం/- శ్రీ యక్కల మహేశ్వరరావు**
**కార్యదర్శి**
**గ్రామ పంచాయితీ-చెరుకుమిల్లి**

# అమరావతి చట్టబద్ధతపై కూటమి మైండ్ గేమ్

- ప్రజా వ్యతిరేకత కప్పిపుచ్చే ప్రయత్నం
- కార్పొరేట్లకు అనుకూలంగా వ్యూహం
- రియల్ ఎస్టేట్ దందాకు ప్రోత్సాహం
- కేంద్రం నుంచి నిధుల రాబట్టడంలో వైఫల్యం
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య

**అమరావతి,మార్చి 28 (వార్తాప్రభ) :** అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయడం, కూటమి ప్రభుత్వం ప్రదర్శిస్తున్న ఆత్యుత్సాహాన్ని గమనిస్తే ప్రజల నుంచి, ముఖ్యంగా రైతుల నుంచి ఉద్భవిస్తున్న వ్యతిరేకతను కప్పిపుచ్చే ప్రయత్నం కనిపిస్తున్నదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య పేర్కొన్నారు. ల్యాండ్ పూలింగ్ విధానంలో భూముల సేకరణలో నెలకొన్న గందరగోళాన్ని దాచిపెట్టడమే కాకుండా, మూడు పంటలు పండే సారవంతమైన భూములను కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు ముందస్తు వ్యూహం అమలు చేస్తున్నారనే అనుమానం వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తమ పార్టీ ప్రారంభం నుంచి అమరావతినే ఏకైక రాజధానిగా కొనసాగించాలన్న అభిప్రాయాన్ని స్పష్టంగా వ్యక్తం చేస్తూ, ఆ దిశగా జరిగిన ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. ప్రస్తుతానికి చంద్రబాబు ప్రభుత్వం అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించే అంశాన్ని అసెంబ్లీలో హడావుడిగా ప్రవేశపెట్టడం అనేక సందేహాలకు తావిస్తున్నదని తెలిపారు. రెండేళ్లుగా చంద్రబాబు ప్రభుత్వం పరిపాలనా రంగంలోనూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన 'సూపర్ 6' హామీల అమలులోనూ పూర్తి స్థాయిలో విజయవంతం కాలేకపోయిందని, దీనివల్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొన్నదని పేర్కొన్నారు. ఇదే సమయంలో మొదటి, రెండో, మూడో విడతలుగా లక్ష ఎకరాల భూములను ల్యాండ్ పూలింగ్ విధానంలో రైతుల నుంచి సేకరించి, వాటిని కార్పొరేట్ సంస్థలకు అప్పగించే చర్యలను వేగవంతం చేస్తున్నారని ఆరోపించారు. రాజధాని ప్రాంతంలో అభివృద్ధి పనులు సక్రమంగా ముందుకు సాగకపోవడం, దీర్ఘకాలంగా కొనసాగుతున్న అనిశ్చితి కారణంగా భూములు ఇచ్చిన రైతులు ఆందోళనలో ఉన్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో రెండో విడతలో భూములు ఇవ్వడానికి అనేక మంది రైతులు వెనుకంజ వేస్తున్నారని తెలిపారు. పాలనలో చోటుచేసుకున్న వైఫల్యాలను దాచిపెట్టేందుకు, రాజధాని రైతులను మభ్యపెట్టేందుకు, రియల్ ఎస్టేట్ వ్యాపారాలకు ఊతమివ్వాలనే ఉద్దేశంతోనే రాజధానికి చట్టబద్ధత అంశాన్ని త్వరితగతిన ముందుకు తెచ్చారని విమర్శించారు. నిజంగా చంద్రబాబు ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, విభజన చట్టంలోని సెక్షన్ 94(3) ప్రకారం రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులను సమీకరించాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. విభజన చట్టం ప్రకారం రాష్ట్ర రాజధాని నిర్మాణ బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని గుర్తు చేస్తూ, ఎన్డీఏలో కీలక భాగస్వామిగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నుంచి నిధులు సాధించడంలో ఎందుకు విఫలమవుతోందని నిలదీశారు. 2014లో అధికారంలోకి వచ్చిన అనంతరం రాజధాని నిర్మాణానికి



భూమి పూజ చేసినప్పటికీ, పనులు పూర్తిస్థాయిలో జరగలేదని, అనంతర ప్రభుత్వాల నిర్ణయాల వల్ల అవి నిలిచిపోయాయని వివరించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దాదాపు రెండు సంవత్సరాలకుగాను అమరావతికి చట్టబద్ధత కల్పించడం ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరుగుతోందని పేర్కొన్నారు. కేంద్ర నిధులను రాబట్టకుండా, చట్టబద్ధత పేరుతో ప్రజలతో మైండ్ గేమ్ ఆడుతున్నారని విమర్శించారు. ఇప్పటికే అమరావతి నిర్మాణం కోసం లక్షల కోట్ల రూపాయల అప్పులు తీసుకున్నారని, లక్ష ఎకరాల భూ సమీకరణ చేపడుతున్నారని తెలిపారు. ఈ ఆర్థిక భారం అంతిమంగా ప్రజలపైనే పడే అవకాశముందని హెచ్చరించారు. రాజధాని కోసం దశలవారి భూ సమీకరణను తక్షణమే నిలిపివేయాలని, ప్రారంభంలో ప్రకటించిన 217 చ.కి.మీ. పరిధిని మాత్రమే రాజధానిగా పరిమితం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమరావతి అభివృద్ధిపైనే కాకుండా, వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాల సమగ్ర అభివృద్ధిపైనా డా దృష్టి సారించాలని కోరారు. ఇప్పటికే భూ సమీకరణ కింద రైతుల నుంచి సేకరించిన భూముల విషయంలో చట్టప్రకారం ప్లాట్లు, పెన్షన్లు, ఇతర హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేయాలని డిమాండ్ చేశారు.

## ఏ.ఎన్.ఆర్. కళాశాల విద్యార్థికి ఉగాది పురస్కారం



**గుడివాడ,మార్చి 28 (వార్తాప్రభ) :** స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో గొంగాడి దుర్గా సత్యనారాయణ బీఏ . ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. క్రీడల్లో అంచలంచలుగా రాణిస్తూ నేపాల్ లోని పోఖోరా ప్రాంతంలో జనవరి 29 నుంచి ఫిబ్రవరి 2 వరకు జరిగిన అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలలో ప్రథమస్థానం సాధించి సందర్భంగా విశ్వగురు వరల్డ్ రికార్డ్ సంస్థ వారు "ఉగాది పురస్కారం" తమ కళాశాల విద్యార్థి అందుకోవడం కళాశాలకు ఎంతో గర్వకారణంగా ఉందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. జె. ఎస్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీని కరస్పాండెంట్ కే.ఎస్.అప్పారావు, పాలకవర్గ అధ్యక్షులు ఎల్.ఆర్ .కే .ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ బి.ఎస్.ఎస్ పద్మజ, ఫిజికల్ డైరెక్టర్ వీర్లగోపి లు విద్యార్థిని అభినందించారు.

## కొలువు దీరిన రాయవరం పిఏసిఎస్ త్రిసభ్య కమిటీ



**పెడన,మార్చి 28 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం గూడూరు మండలంలోని రాయవరం గ్రామంలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్) నూతన త్రిసభ్య కమిటీ కొలువు దీరింది. అధ్యక్షుడుగా బీజేపీ నాయకుడు కోలపల్లి రజిని ప్రమాణ స్వీకారం చేయగా డైరెక్టర్లుగా మురాల హరి (టీడీపీ)గుడివాడ మనోహర్( జనసేన)బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ న్యాయవాది మచిలీపట్నం బిజెపి అసెంబ్లీ కన్వీనర్ సోడిశెట్టి బాలాజీ తదితరులు హాజరయ్యారు.

## గండ్రం లో అన్నసమారాదన



**పెడన,మార్చి 28 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం గూడూరు మండలం గండ్రం గ్రామంలో శనివారం నాడు అన్న సమారాధన నిర్వహించారు. శ్రీరామనవమి సందర్భంగా గ్రామంలోని రామాలయంలో పట్టాభిషేకం అనంతరం సమారాధన జరిగింది. పిఏసిఎస్ అధ్యక్షుడు గుడివాడ వెంకటరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

## 1,70 వేల రూపాయలు వితరణ అందించిన ఎన్నారై గిరిబాబు



**విస్సన్నపేట,మార్చి 28 (వార్తాప్రభ) :** శ్రీరామ నవమి సందర్భంగా ఆంధ్ర భద్రాద్రిగా పిలవబడే చనుబండ రామాలయానికి తిరువూరు నియోజకవర్గ టిడిపి యువ నాయకులు ఎన్ ఆర్ ఐ వల్లభనేని గిరిబాబు లక్ష రూపాయలు విరాళంగా అందించారు. విసన్నపేట మండలం చంద్రుపట్ల గిరిజన తండాలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఆట స్థలం కొనుగోలుకు 60 వేల రూపాయలు, వివాహ ఖర్చుల నిమిత్తం ఆర్థిక ఇబ్బందులలో ఉన్న కుటుంబానికి పదివేల రూపాయలు ఉదారంగా ఆయన ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కలగర గ్రామ టిడిపి అధ్యక్షులు వల్లభనేని వెంకటేశ్వరరావు, చెరువు కమిటీ అధ్యక్షుడు చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ సీతా రామ స్వామిల కళ్యాణం



**విస్సన్నపేట,మార్చి 28 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో వాడవాడలా శ్రీ సీతారామ కళ్యాణ ఉత్సవ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. స్వస్తిశ్రీ చంద్రమనేనా శ్రీ పరాభవ నామ సంవత్సర చైత్ర శుద్ధ నవమి అనగా శుక్రవారం సీతారామ స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు విగ్నేశ్వర పూజ తో ప్రారంభించి స్వామి వారి సుప్రభాత సేవ, ప్రాతః కాల అర్చన, అలంకరణ మండపం పూజ తదితర కార్యక్రమాలతో పాటు వేద పండితులు నిర్ణయించిన బ్రహ్మ ముహూర్తంలో 10:31 నిమిషాలకు స్వామివారి కళ్యాణోత్సవ మహోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

# ఎకో టూరిజం, హాస్పిటాలిటీ" లతో మంచి భవిష్యత్తు..

### -ప్రముఖ విద్యావేత్త దండు బోయిన సుజాత యాదవ్



**కడియం,మార్చి 28 (వార్తాప్రభ) :** మహిళలు అన్ని రంగాల్లో నాయకత్వం వహించే రోజు త్వరలోనే వస్తుందని, ఎకో టూరిజం, హాస్పిటాలిటీ లతో మంచి భవిష్యత్ ఉంటుందని, ఈ ప్రాంత యువతీ, యువకులు అంది పుచ్చుకోవాలని, స్థానికంగా ఇప్పటికే తాము పర్యాటకులకు అతిథి సేవలు అందిస్తున్నామని, "భారతీయ నారీ శక్తి పురస్కారం" అవార్డు గ్రహీత డాక్టర్ కడియపు లంక(బుర్రి లంక)కు చెందిన ప్రముఖ విద్య వేత్త దండుబోయిన సుజాత ఆశాభావం వ్యక్తం చేశారు. ఇటీవల "భారతీయ నారీ శక్తి" అవార్డు స్వీకరించిన అనంతరం "వార్తా ప్రభ" తో వారు మాట్లాడారు. ఈ అవార్డు కేవలం నాకు మాత్రమే కాదు, క్షేత్రస్థాయిలో నాతో పాటు పనిచేస్తున్న ప్రతి మహిళకు, నన్ను ప్రోత్సహించిన కుటుంబ సభ్యులకు దక్కినట్లుగా భావిస్తున్నా అన్నారు. కృషి ఉంటే సాధ్యం కానిది లేదు.ఒక సామాన్య మహిళగా నా ప్రయాణం మొదలైంది. సమాజంలోని సవాళ్లను ఎదుర్కొంటూ సాగిన ఈ ప్రయాణంలో ఓర్పు, పట్టుదల ఉంటే ఏ శిఖరాన్నైనా అధిరోహించవచ్చని నిరూపిత మవుతుందన్నారు. పురుషులు, మహిళలు సమానమే కానీ , మహిళలకు ఓర్పు , సృజనాత్మకత వంటి సహజ సిద్ధమైన శక్తులు అదనంగా ఉంటాయని, వాటిని సరైన దిశలో ఉపయోగిస్తే అద్భుతాలు సృష్టించ వచ్చ న్నారు. గ్రామీణ మహిళల అభ్యున్నతికి, వారి విద్యా, వైద్య సదుపాయాల మెరుగుదలకు మరింతగా కృషి చేయాలని, మన రాష్ట్ర అభివృద్ధికి అందరికీ విద్య,ఎకో టూరిజం, హాస్పిటాలిటీ ముఖ్యమని వారు పేర్కొన్నారు.ప్రకృతితో మమేకం, పర్యాటకం అంటే కేవలం కొత్త ప్రదేశాలను చూడటం మాత్రమే కాదు, ఆ ప్రదేశపు ప్రకృతిని గౌరవించడం, "ఎకో టూరిజం" ద్వారా మన జీవవైవిధ్యాన్ని కాపాడు కుంటూనే, పర్యాటకులకు గొప్ప అనుభూతిని అందించాలన్నారు. పర్యావరణానికి హాని కలగకుండా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలనీ, స్థానిక అడవులు, సరస్సులు, వన్యప్రాణుల రక్షణలో పర్యాటకుల భాగస్వామ్యం ఉండాలనీ వారు సూచించారు. అతిథి దేవో భవమన సంస్కృతిలో "అతిథి దేవో భవ" అనేది ఒక నినాదం కాదు, అదొక జీవన విధానం అన్నారు. హాస్పిటాలిటీ రంగం అభివృద్ధి చెందితేనే మన ప్రాంతానికి వచ్చే పర్యాటకులు మళ్ళీ మళ్ళీ రావాలని కోరుకుంటారన్నారు. చిరునవ్వుతో ఆహ్వానించడం, నాణ్యమైన వసతి , రుచికరమైన స్థానిక ఆహారాన్ని అందించడమే ఈ రంగం యొక్క అసలైన విజయమన్నారు. ఇది కేవలం హోటళ్లు , అతిథి గృహాలకు మాత్రమే పరిమితం కాకుండా, హోమ్-స్టేల ద్వారా స్థానిక ప్రజలకు ఉపాధి కల్పించేలా ఉండాలన్నారు. అభివృద్ధికి పునాది ఎకో టూరిజం , హాస్పిటాలిటీ అయినా, సరైన 'విద్య' శిక్షణ లేకపోతే రాణించడం కష్టం అవుతుందన్నారు. మన యువతకు ఆధునిక సాంకేతికతతో పాటు, పర్యావరణ స్పృహను , వృత్తిపరమైన నైపుణ్యాలను నేర్పించాలనీ విజ్ఞానం ఉన్న చోటే వికాసం ఉంటుందనీ పేర్కొన్నారు. విద్యార్థులు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా, సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు చేయాలనీ సూచించారు. సన్న ,చిన్నకారు రైతులకు ,మహిళలకు పర్యాటకాభివృద్ధితో పాటు ఆర్థికాభివృద్ధి చెందేవిధంగా ప్రభుత్వతోడ్పాటు నందించాలనీ, అలాగే వచ్చే గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని కడియం నర్సరీ ప్రాంతాన్ని ప్రభుత్వం పర్యాటకంగా తీర్చి దిద్దాలని , యువతకు మంచి జీవనోపాధి కల్పించాలని ఆమె కోరారు.ప్రకృతిని ప్రేమిద్దాం .వచ్చిన వారిని గౌరవిద్దాం. నిరంతరం నేర్చుకుందామని పర్యాటక వేత్త,సామాజిక వేత్త డాక్టర్ దండుబోయిన సుజాత పేర్కొన్నారు.

# బైక్‌పై స్టంట్లు స్నేక్ డ్రైవింగ్ వేస్తున్న యువతకు జరిమాన





**జి.కొండూరు,మార్చి 28 (వార్తాప్రభ) :** బైక్‌పై త్రిబుల్ రైడింగ్ చేస్తూ, స్టంట్లు, స్నేక్ డ్రైవింగ్ చేయడం, నెంబర్ ప్లేట్లు మరియు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ప్రమాద కరంగా బైక్ 56వాహనం నడుపుతూ కనిపించిన యువతకు మైలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు కౌన్సిలింగ్ ఇచ్చి జరిమాన విధించారు. శనివారం ఉదయం జి.కొండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ముగ్గురు యువకులు ఒకే బైక్‌పై త్రిబుల్ రైడింగ్ చేస్తూ, స్టంట్లు చేయడం, స్నేక్ డ్రైవింగ్ చేయడం, నెంబర్ ప్లేట్లు లేకుండా మరియు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, రోడ్డు భద్రతా నియమాలు పూర్తిగా విస్మరించి ప్రమాదకరంగా వాహనం నడుపుతూ కనిపించా రని వెంటనే కొండూరు ఎస్సై సతీష్ కుమార్ ఆధ్వర్యంలో వారిని అదుపులోకి తీసుకుని విచారణ జరిపామని సీఐ తెలిపారు.ఈ విచారణలో వారు నిర్లక్ష్యంగా, ఇతరుల ప్రాణాలకు ముప్పు కలిగించే విధంగా రోడ్లపై వికృత చేష్టలు చేస్తున్నట్టు వెల్లడైంది.ఆ ముగ్గురు యువకుల తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించడమే కాకుండా, సంబంధిత చట్టాల ప్రకారం జరిమానాలు విధించామన్నారు.

**రోడ్లపై బైక్ తో వికృత చేష్టలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం:సీఐ..** ఇకపై ఎవరైన నెంబర్ ప్లేట్లు లేకుండా ,హెల్మెట్ ధరించకుండా,లైసెన్స్ లేకుండా,బైక్‌పై స్టంట్లు చేయడం లేదా ప్రమాదకరంగా డ్రైవింగ్ చేయడం చేస్తే అలాంటి వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామ ని మైలవరం సిఐ కిషోర్ బాబు హెచ్చరించారు. అలాగే సంబంధిత వాహన యజమానిపై క్రిమినల్ కేసు నమోదు చేయడమే కాకుండా, తల్లిదండ్రులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.తల్లిదండ్రులు తమ పిల్లలకు లైసెన్స్ లేకుండా వాహనాలు ఇవ్వడం నేరమని పిల్లలు ఇటువంటి ప్రమాదకర చేష్టలకు పాల్పడకుండా కట్టుదిట్టమైన నియంత్రణ పాటించాలన్నారు.లేకపోతే వారి ప్రాణాలతో పాటు ఇతర నిరపరాధుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పడే అవకాశం ఉందన్నారు.

# అత్యంత వైభవంగా వెంకటేశ్వరస్వామి కల్యాణం





**అమలాపురం,మార్చి 28 (వార్తాప్రభ) :** వెంకటేశ్వరస్వామి కల్యాణోత్సవంలో కల్యాణకర్తలు, అర్చకులు అమలాపురం కోనసీమ పెళ్లిళ్ల వెంకన్నగా పేరుగాంచిన అమలాపురం వెంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి కల్యాణం అంగరంగ వైభవంగా సాగింది. ఈ వేడుక శనివారం ఉదయం 9.48 గంటలకు వైభవంగా నిర్వహించారు. కోనసీమ వ్యాప్తంగా తరలివచ్చిన భక్తులు స్వామి వారి కల్యాణాన్ని ఆద్యంతం తిలకించి తరించారు. ఆలయ ప్రాంగణం ఉదయం నుంచే గోవింద నామస్మరణతో మార్మోగింది. దేవస్థానం ఏర్పాట్లు చేసిన ఎల్ఈడి తెరలపై కల్యాణ తంతును తిలకించారు. ఆలయ సిద్ధాంతి సుదర్శన మురళికృష్ణచార్యుల పర్యవేక్షణలో, అర్చక బృందం శాస్త్రోక్తంగా ఈ వివాహ వేడుకను నిర్వహించారు. గొల్లగూడెంకు చెందిన ఓమ్ వెంకటేశ్వర జనరల్ మర్చంట్స్ అధినేతలు రేపాక సత్యనారాయణ మూర్తి, నాగ పెద్దింట్లమ్మ దంపతులు ప్రధాన కల్యాణకర్తలుగా వ్యవహరించి స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. కల్యాణోత్సవానికి ముందుగా స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను ప్రత్యేక పల్లకీలో ఊరేగింపుగా కల్యాణ వేదిక వద్దకు తీసుకువచ్చారు. మంగళ వాయిద్యాల హోరు, భక్తుల 'గోవింద' నామస్మరణలతో అమలాపురం పట్టణం భక్తి పారవశ్యంలో మునిగిపోయింది.ఈ మహోత్సవానికి దాతలు పెద్ద ఎత్తున సహకారం అందించారు. నల్లావీధికి చెందిన దివంగత నల్లా బాబ్జి - అమ్మాజి దంపతులు, రావులపాలెం మన్యం మెడికల్ ఒ జనరల్ స్టోర్స్ ప్రొప్రైటర్ మన్యం ప్రదీప్‌తో పాటు మరొక భక్తుడు స్వామివారికి ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. భక్తులకు స్వీటు ప్రసాదాన్ని తిక్కిరెడ్డి కృష్ణారావు, సన్స్ వారు అందజేయగా, త్రాగునీటి సౌకర్యాన్ని స్వర్ణ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ , సూర్య కన్స్ట్రక్షన్స్ వారు కల్పించారు. రాజరాజేశ్వరి కళ్యాణ మండపం వద్ద భారీ ఎత్తున అన్నప్రసాదం వితరణ జరిగింది ఈ కార్యక్రమానికి బండిగుప్తాపు పాండురంగారావు పూర్తిస్థాయిలో బియ్యాన్ని అందించగా, గణపతి కూరగాయల వర్తక సంఘంవారు కూరగాయలను సమర్పించారు. సూర్యకుమారి ఏజన్సీస్ వారు పాలు పెరుగు,తాడికోనకు చెందిన సాధనాల గోవిందరాజు - సత్యనాగమణి దంపతుల సహకారంతో పాటు, బావిశెట్టి నాగబాబు 6000 భోజనం ప్లేట్లను సమకూర్చారు. వేలాది మంది భక్తులు ఈ దివ్య కళ్యాణాన్ని వీక్షించి, తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఏప్రిల్ 3 వరకు సాగే ఈ ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

# మెడివ్యాలీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ మంచినీటి చలివేంద్రాన్ని ప్రారంభించిన సి ఐ రమేష్





**హనుమాన్ జంక్షన్,మార్చి 28 (వార్తాప్రభ) :** మండుతున్న మండు వేసవిలో ప్రజలు ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు దాతలు ముందుకు వచ్చి మంచినీరు,మజ్జిగ చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని హనుమాన్ జంక్షన్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ అన్నారు. శనివారం మధ్యాహ్నం హనుమాన్ జంక్షన్ లో శేరి నరసన్నపాలెం అడ్డరోడ్డు వద్ద మెడివ్యాలీ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ఆధ్వర్యంలో మజ్జిగ, మంచినీటి చలివేంద్రాన్ని సి.ఐ, రమేష్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో ఎవరు దాహంతో బాధపడకూడదనే ఉద్దేశంతో హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్,మెడివ్యాలీ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ఎం.డి, పంచకర్ల రమేష్ చక్రవర్తి ని సి ఐ అభినందించారు. రమేష్ చక్రవర్తి సామాజిక సేవా కార్యక్రమాల్లో మరింత ముందుకు వెళ్ళి మరింత పేరు పొందాలని సూచించారు. ఈ సందర్భంగా రమేష్ చక్రవర్తి మాట్లాడుతూ ప్రజల అవసరాలు గుర్తించి సేవా కార్యక్రమాలు చేస్తానని హనుమాన్ జంక్షన్ నాలుగు రోడ్ల కూడలిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వారం రోజుల్లో మజ్జిగ మంచినీటి చలివేశ్రాన్ని ఏర్పాటు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ కృష్ణా జిల్లా చైర్మన్ సింగవరపు భాస్కర్ గణేష్,లయన్స్ నాయకులు నందూరి సత్య వేంకటేశ్వర శర్మ,తాడి రంగారావు,నందిగళ్ స్వామి,అక్కినేని రాఘవేంద్రరావు,మత్తి రాంబాబు, కట్టా నరేంద్ర,మత్తి సాంబశివరావు,తమిరి రమేష్,కమ్మిలి వీర వెంకట సూర్యనారాయణ మూర్తి, రాగిపిండి గణేష్ రెడ్డి, USFI చిల్లర రాజేష్,అడపా దేవుల బాబు,అడపా వంశీ, అడపా సతీష్ ,శివశక్తి పాండు రంగారావు,మెడివ్యాలీ సూపర్ వైజర్ మాయర దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాజిల్లా వాసికి అరుదైన గౌరవం నిమ్మగడ్డకు

- శ్రీ కృష్ణదేవరాయ విశ్వ విద్యాలయం వైస్ చాన్సలర్ గా నియామకం



**హనుమాన్ జంక్షన్,మార్చి 28 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా గుడివాడ నియోజకవర్గం గుడివాడ మండలం చంద్రాల గ్రామానికి చెందిన నిమ్మగడ్డ వెంకట రామాంజనేయ జ్యోతి కుమార్ అను వారు ప్రస్తుతం మిజోరాం యూనివర్సిటీలో కామర్స్ విభాగంలో సీనియర్ ప్రొఫెసర్ గా పనిచేయుచున్నారు. విద్యారంగంలో వీరికి అపారమైన అనుభవం ఉంది, ఎంతో మంది ఈ పదవికి పోటీ పడినా గాని వీరి అనుభవాన్నీ , నిబద్ధతను దృష్టిలో ఉంచుకొని వారి యొక్క సేవలను గుర్తించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం కు వైస్ ఛాన్సలర్ గా గవర్నర్ అబ్దుల్ నజీర్ నియమించారు. విద్యారంగంలో విశేషమైన సేవలు చేయుటఏ గాక ఎన్నో విద్యా సంస్థలకు సలహా దారుగాను, విలువైనటువంటి పుస్తకాలను రచించడంలోనూ, ప్రఖ్యాతమైన న్యూస్ పేపర్స్ లో కాలమిస్ట్ గాను ఎన్నో సేవలను అందించినందు వలన వీరికి ఈ అరుదైనటువంటి గౌరవం లభించింది. వీరు ఈ పదవిలో మూడు సంవత్సరాల కాలం పాటు పని చేసే అవకాశం ఉంది. ఈ నియామకం చేపట్టినందుకుగాను గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్ గారికి, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ ప్రాంత వాసులు, విద్యారంగ నిపుణులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేయుచున్నారు.

## ఆనందంలోనే కాదు దుఃఖంలో కూడా వెన్నంటే ఉంటాం - ఎన్ఆర్ఐ గిరిబాబు



**విస్సన్నపేట,మార్చి 28 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని కలగర లక్ష్మీపురం గ్రామానికి చెందిన దేవరపల్లి నరసింహ తనువు చాలించటంతో ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను తిరువూరు నియోజకవర్గ టిడిపి యువ నాయకులు వల్లభనేని గిరిబాబు పరామర్శించారు. ఆర్థిక చేయుటగా ఐదువేల రూపాయలు అందించడం జరిగింది.

## లాడ్జ్ ప్రారంభోత్సవం



**తిరువూరు,మార్చి 28 (వార్తాప్రభ) :** తిరువూరు మసీద్ ఎదురుగా రిటైర్డ్ ఎస్సై రంగయ్య నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన లోటస్ లాడ్జి ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ పెనుమల్లి నాగేశ్వరావు గారు ఆయన రిబ్బన్ కట్ చేసి లాడ్జి ప్రారంభించారు అనంతరం స్వామివార్లకు పూజా కార్యక్రమం నిర్వహించారు

## వాసవి జాగృతి గుడివాడ క్లబ్ వారిచే మజ్జిగ పంపిణి



**గుడివాడ,మార్చి 28 (వార్తాప్రభ) :** స్థానిక కాకర్ల వీధిలో గల రామాలయం నందు సీతారాముల కళ్యాణం మహోత్సవానికి విచ్చేసిన భక్తులకు వాసవి జాగృతి క్లబ్ గుడివాడ వారి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని కి శే బైసాని రాధా వెంకటేశం శ్రీమతి స్వరాజ్యం వారి జ్ఞాపకార్థం కూతురు అల్లుడు అయినా క్లబ్ అధ్యక్షులు శేగు వెంకట ప్రసాద్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ శేగు బబిత ల సహకారంతో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతు వేసవి దృష్ట్యా కళ్యాణం వీక్షించే భక్తులకు దాహార్తిని తీర్చేందుకు ఈరోజు మజ్జిగ పంపిణీ నిర్వహించినట్టుగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కంతేటి హరినాథ్ బాబు డిస్టిక్ కోఆర్డినేటర్ గాదె మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**కాకినాడ,మార్చి 28 (వార్తాప్రభ) :** స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కాకినాడ కలెక్టరేట్లో జరిగిన కార్యక్రమంలో డీఆర్ఓ డి తిప్పేనాయక్ పౌరసరఫరాలు, వికాస సంస్థ అధికారులు, కలెక్టరేట్ వివిధ విభాగాల అధిపతులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్లోని పరిసరాలను, రోడ్లను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా డీఆర్ఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా సక్రమంగా నిర్వహిస్థామమన్నారు. ఈ నెల "జీరో వేస్ట్ ఇన్స్టిట్యూషన్స్" అనే థీమ్తో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా డీఆర్వో మానవహారం నిర్వహించి అందిరిచే స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.

## కలుషిత తాగునీటి సమస్యపై వినతి



**కూకట్ పల్లి, మార్చ్28(వార్తాప్రభ):** ఆల్విన్ కాలనీ సర్కిల్ వెంకటేశ్వర నగర్ రోడ్డు నంబర్ 8, 9, 10, 11 గల్లీల్లో మంజీరా తాగునీటిలో డ్రైనేజ్ నీరు కలవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాగునీరు మొత్తం మురికిగా రావడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలనే ఉద్దేశంతో కాలనీ ప్రతినిధులు సంబంధిత వాటర్ వర్క్స్ అధికారి రాజిరెడ్డి ని శనివారం వివేకానంద నగర్ లోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు. సమస్య తీవ్రతను వివరించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు శ్రీరాములు వెంకట కుమార్, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, రామ్ చందర్, సోమయ్య, రాజేందర్‌తో పాటు కార్యవర్గ సభ్యులు సోమేశ్, మురళి, శ్యామ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో పెట్రోల్, గ్యాస్ కొరత లేదు.

**- కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస బాబు**



**కూకట్ పల్లి, మార్చ్28(వార్తాప్రభ):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్, గ్యాస్ సరఫరా పై ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, రాష్ట్రంలో పెట్రోల్, గ్యాస్ కొరత లేని లేదని వసంత నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ బాబు అన్నారు. శనివారం ఆయన మీడియాకు విడుదల చేసిన ఓ ప్రకటనలో మాట్లాడుతూ అమెరికా, ఇజ్రాయిల్, ఇరాన్ యుద్ధం వల్ల మన రాష్ట్రంలో ఇంధన గ్యాస్ కొరత వస్తుందేమోనని ప్రజలు భయపడాల్సిన అవసరం లేదన్నారు. పెట్రోల్,గ్యాస్ కొరత లేదని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అధికార పూర్వకంగా ప్రకటించినప్పటికీ ప్రజలు భయంతో పెట్రోల్ బంకుల వద్ద, గ్యాస్ ఏజెన్సీల వద్ద క్యూ కడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెట్రోలియం ఇంధన శాఖ ఆధ్వర్యంలో ఇప్పటికే ప్రజలకు అవసరానికి సరిపడా పెట్రోల్,గ్యాస్ ను అందుబాటులో ఉంచిందన్నారు. గ్యాస్ కొరత లేనిలేదని , కొందరు గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు కావాలని కృత్రిమ కొరతను సృష్టించి గ్యాస్ ను బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు అమ్ముకుంటున్నట్లు తెలుస్తుందన్నారు. కొందరు హోటల్ నిర్వాహకులు ఈ అవకాశాన్ని తమకు అనుకూలంగా మార్చుకుంటూ హోటల్ బిల్లు లో గ్యాస్ సిలిండర్ ఖర్చులు అంటూ వినియోగదారుల వద్ద అదనంగా ముక్కుపిండి వసూలు చేయడం చాలా విచారకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## శిల్పారామం లో కళాభిమానులను అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు





**శేరిలింగంపల్లి,మార్చి 28 (వార్తాప్రభ):** మాదాపూర్‌లోని శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు కళాభిమానులను అలరించాయి. ఈ సందర్భంగా చెన్నై నుంచి విచ్చేసిన భరతనాట్య కళాకారిణి కుమారి శృతి శ్రీనిధి తన నృత్య ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. “మహాదేవ శంభో,మాత మలయధ్వజ,ఎహ్మని తెలుపుదు,శ్రీరామచంద్ర” అంశాలను భావప్రకటనతో ఆవిష్కరించి ప్రేక్షకుల ప్రశంసలు పొందారు. అనంతరం సాంప్రదాయ భరతనాట్యం డాన్స్ స్కూల్, చెన్నైకు చెందిన గురువు శృతి ప్రియా విగ్నేష్ శిష్య బృందం సమిష్టిగా నృత్య ప్రదర్శనలు అందించింది. “హరినారాయణ కౌతం, వర్ణం, శ్రీ రామచంద్ర కృపాలు భజన, అష్టపది, బారో కృష్ణయ్య, తిల్లాన, అభంగ్” వంటి అంశాలను ఆధ్య,ఆదర్శిని,రేఖ, మాళవిక,నిహారిక, వర్ష,సహన, నిత్య, అవనిజ తదితరులు సమన్వయంతో ప్రదర్శించి మెప్పించారు.

## తెలివితో అడుగులు వేద్దాం!!

తెలివితో అడుగులు వేద్దాం
విజయానికి బాటలు వేద్దాం
ఓపికతో కష్టాన్ని దాటుదాం
లక్ష్యాన్ని ముద్దాడి తీరుదాం!!
ఆలోచన ఉంటేనే అద్భుతం
శ్రమ ఉంటేనే సాధ్యం సర్వస్వం
సమస్యను చూసి వదలొద్దు
సమయానికి విలువ
ఇవ్వక తప్పదు!!
తెలివితేటలు
మనకు ఆయుధాలు
ఓర్పు నేర్పులు గెలుపు మార్గాలు
గమ్యం చేరే వరకు ఆగకు
అపజయం ఎదురైతే వంగకు!!
చీకటిని చీల్చే వెలుగులా
బాధను ఓడించే నవ్వులా
జ్ఞానాన్ని పెంచి సాగాలి
లోకానికి ఆదర్శంగా నిలవాలి!!




ముందడుగు వేస్తేనే చరిత్ర
మంచితనం ఉంటేనే పవిత్ర
నిరంతరం ప్రయత్నం చేద్దాం
అనుకున్నది సాధించి చూద్దాం!!

**గడ్డం సంతోష్ రాజ్**
గోదావరిఖని

# సారుతోనే సర్వేజనా సుఖినోభవంతు!!

● **కేసీఆర్ మళ్లీ సీఎం కావాలి** ● **కాంగ్రెస్ పాలన నుండి విముక్తి కలగాలి** ● **అలిపిరి మెట్లపై అదరని సంకల్పం** ● **సప్తగిరి వాసుని చెంత రామగుండం బిడ్డ**

**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 28 (వార్తాప్రభ ప్రతినిధి)** సారుతోనే సర్వేజనా సుఖినోభవంతు.. మళ్లీ కేసీఆర్ పాలన రావాలని కోరుకుంటూ శ్రీవారి చెంత రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తన మొక్కులు చెల్లించుకున్నారు. ఈ మేరకు శనివారం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏడు శనివారాల మొక్కులో భాగంగా నాలుగవ శనివారం అలిపిరి మార్గం ద్వారా కాలినడకన నాలుగు గంటల పాటు శ్రమించి కొండపైకి చేరుకున్న ఆయన, స్వామివారికి తలనీలాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న కాంగ్రెస్ పాలన నుండి ప్రజలకు విముక్తి లభించాలని, తెలంగాణ జాతిపిత కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని శ్రీవారిని వేడుకున్నట్లు తెలిపారు. రామగుండం నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, తనకు మళ్లీ ఎమ్మెల్యేగా ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు. తనను నమ్ముకున్న కార్యకర్తల బాధలు తీర్చే బలాన్ని ప్రసాదించాలని, నియోజకవర్గంలోని సకల జనుల సమస్యలు



పరిష్కారం కావాలని ఆ దేవుడిని ప్రార్థించినట్లు చందర్ వివరించారు. కేసీఆర్ నాయకత్వంలోనే రాష్ట్రం మళ్లీ ప్రగతి పథంలో పయనిస్తుందని ఆయన ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు

# రోడ్డు భద్రత - ప్రాణ రక్ష!!

● **నిబంధనలు పాటిద్దాం.. సురక్షితంగా గమ్యం చేరుదాం** ● **హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరి** ● **మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు** ● **ప్రమాద రహిత సమాజం కోసం చేతులు కలుపుదాం** ● **రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా**

**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 28 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని రోడ్డు భద్రత నియమాలపై పలు కీలక సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి, గోదావరిఖని ఏసిపి, పలువురు సీఐలు పాల్గొని ట్రాఫిక్ నిబంధనల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి వాహనదారుడు విధిగా ట్రాఫిక్ నియమాలను పాటించాలని, అతి వేగం ప్రమాదకరమని సిపి ఈ సందర్భంగా హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించడం వల్ల ప్రాణాపాయం నుంచి తప్పుకోవచ్చని ఆయన సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలో పడేస్తారని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని తల్లిదండ్రులకు సూచిస్తూ, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా రోడ్లపైకి రాకూడదని తెలిపారు. సిగ్నల్ జంపింగ్ చేయడం, రాంగ్



రూట్‌లో ప్రయాణించడం వంటి పనులు మానుకోవాలని, రోడ్డు భద్రత అనేది ఒక సామాజిక బాధ్యత అని ఆయన గుర్తుచేశారు. పోలీసులు నిరంతరం నిఘా ఉంచుతారని, నిబంధనలు ఉల్లంఘించే వారికి జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో వాహనాలు నడిపి ప్రమాద రహిత సమాజానికి సహకరించాలని సిపి అంబర్ కిషోర్ ఝా పిలుపునిచ్చారు.

# మహిళా పోలీసుల ఆత్మగౌరవానికి ఎన్టీపీసీ వెన్నుదన్ను!!

● **పోలీస్ స్టేషన్లలో అత్యాధునిక విశ్రాంతి గదుల నిర్మాణం** ● **75 లక్షల సీఎస్ఆర్ నిధుల కేటాయింపు** ● **ఎన్టీపీసీ ఈడీ, సీపీ చేతుల మీదుగా శంకుస్థాపన**

**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 28 (వార్తాప్రభ ప్రతినిధి)** ఎన్టీపీసీ రామగుండం సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో మహిళా పోలీసు సిబ్బంది కోసం విశ్రాంతి గదుల నిర్మాణానికి శనివారం భూమి పూజ నిర్వహించారు. సుమారు 75 లక్షల రూపాయల వ్యయంతో మొత్తం ఆరు పోలీస్ స్టేషన్లలో ఈ మహిళా విశ్రాంతి గదులను నిర్మించాలని ఎన్టీపీసీ నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ రామగుండం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథులుగా పాల్గొని పనులను ప్రారంభించారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే మహిళా పోలీసులకు మెరుగైన మౌలిక సదుపాయాలు, భద్రత, గౌరవప్రదమైన వాతావరణాన్ని కల్పించడమే ఈ ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశ్యం. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, సమాజ రక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న మహిళా సిబ్బందికి అనువైన వసతులు కల్పించడం తమ బాధ్యతని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓహెచ్ఆర్ బిజోయ్ కుమార్ సికందర్‌తో పాటు డీసీపీలు, ఏసీపీలు, ఎస్‌హెచ్ఓలు, ఎన్టీపీసీ సీఎస్ఆర్ బృందం సభ్యులు పాల్గొన్నారు. సామాజిక అభివృద్ధి పట్ల తమకున్న నిబద్ధతను చాటుకుంటూ, ముఖ్యమైన సేవా విభాగాల్లో పని చేసే మహిళలకు



అండగా నిలిచేలా ఎన్టీపీసీ ఈ నిర్మాణాలను చేపడుతోంది. ఈ చొరవ వల్ల పోలీస్ స్టేషన్లలో మౌలిక సదుపాయాలు మెరుగుపడటమే కాకుండా, విధుల్లో ఉన్న మహిళలకు ఎంతో ఊరట లభిస్తుంది. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఎన్టీపీసీ చేస్తున్న ఇటువంటి సేవా కార్యక్రమాలు అభినందనీయమని పోలీస్ యంత్రాంగం ఈ సందర్భంగా కొనియాడింది.

# పరిశుభ్రమైన సైబరాబాద్ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం-శాసనసభ్యులు అరికెపూడి గాంధీ





**శేరిలింగంపల్లి,మార్చి 28 (వార్తాప్రభ):** సైబర్‌బాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పటాన్ చెరువు నుండి మణికొండ వరకు దాదాపు 22 కిలోమీటర్ల పరిధిలో నిర్వహిస్తున్న సైబర్‌బాద్ క్లీన్ స్వీప్ డ్రైవ్ (సీ సీ ఎస్ డి ) కు గచ్చిబౌలి స్టేడియంలో ఘనంగా శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ హాజరై జెండా ఊపి డ్రైవ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎంసీ కమిషనర్ సృజన, జోనల్ కమిషనర్ హేమంత్ భోర్ఖడే,శానిటేషన్ అదనపు కమిషనర్ యాదగిరి రావు, హెల్త్ అదనపు కమిషనర్ తిప్పర్తి యాదయ్య,డీసీ సేవా ఇస్లావత్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ డ్రైవ్ ఉదయం 6 గంటలకు ప్రారంభమై పటాన్ చెరువు ? బి హెచ్ ఈ ఎల్ ? నల్లగండ్ల ఫ్లైఓవర్ ? గచ్చిబౌలి ? మల్కమ్ చెరువు ? కాజాగుడా జంక్షన్ (యూ-టర్న్) ? లాంకో హిల్స్ ? మణికొండ వరకు కొనసాగుతుంది. మొత్తం మార్గాన్ని 44 విభాగాలుగా విభజించి, ప్రతి విభాగానికి 15 మంది పారిశుద్ధ్య కార్మికులను నియమించారు. చెత్త సేకరణ కోసం ప్రతి విభాగానికి ఆటో/టిప్పర్‌ను వినియోగించగా, సీడడి వ్యర్థాల తొలగింపుకు ప్రతి రెండు విభాగాలకు ఒక టిప్పర్ మరియు ఒక జేసీబీ ను అమలు చేస్తున్నారు. ఇంజనీరింగ్ వింగ్ ఫుట్‌పాత్, మధ్యస్థ మరమ్మతులు చేపడుతుండగా, టౌన్ ప్లానింగ్ వింగ్ ఆక్రమణల తొలగింపుపై దృష్టి సారించింది. ఎలక్ట్రికల్ వింగ్ హ్యాంగింగ్ వైర్ల క్లియరింగ్, యూ బీడీవింగ్ చెట్ల కొమ్మల కత్తిరింపు,తోటల పర్యవేక్షణ బాధ్యతలను నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ పరిశుభ్రమైన సైబరాబాద్ నిర్మాణమే లక్ష్యంగా ఈ మెగా క్లిన్ స్వీప్ డ్రైవ్‌ను చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమం పౌరుల్లో అవగాహన పెంచి, స్వచ్ఛతపై బాధ్యతను పెంపొందిస్తుందని పేర్కొన్నారు. పారిశుద్ధ్య సిబ్బంది కృషిని గుర్తిస్తూ, ప్రతి పౌరుడు. ఈ కార్యక్రమంలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, మారబోయిన రాజు యాదవ్, గణేష్ ముదిరాజు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మంత్రిప్రగడ సత్యనారాయణ, చింతకింది రవీందర్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, శశాంక్, పవన్, లక్ష్మణ్, సాయి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు

# స్వయం ఉపాధి- స్వయం అభివృదే - దేశ అభివృద్ధి

**ఎంఎస్ఎంఈ వర్క్ షాప్ లో చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు**



**ఇబ్రహీంపట్నం, మార్చి 28(వార్తా ప్రభ ప్రతినిధి):** మహిళల స్వయం ఉపాధి - స్వయం అభివృదే -- దేశ అభివృద్ధి అని తెలిపారు కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు. శనివారం కొండపల్లి మునిసిపాలిటి పరిధిలోని ఇబ్రహీంపట్నం కమ్యూనిటీ హాల్ లో ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం మరియు ఉద్యమ్ ఆధార్ ద్వారా స్వయం ఉపాధి ప్రోత్సాహం పై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం యువతలో స్వయం ఉపాధిని ప్రోత్సహించడానికి వివిధ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం ముఖ్యమైన అన్నారు. ఈ పథకం ద్వారా గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతకు బ్యాంక్ రుణాలు మరియు సబ్సిడీ ద్వారా చిన్న, మధ్య తరహా వ్యాపారాలు ప్రారంభించేందుకు సహకారం ఇస్తుందన్నారు. డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ సెంటర్ మైలవరం ఐపిఓ రవి కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలలో ప్రాధాన్యతసబ్సిడీలు మరియు రుణ సౌకర్యాలు సులభతరం ఉద్యమ ఆధార్, వ్యాపారాన్ని అధికారికంగా నమోదు చేయడానికిఉద్యమ్ రిజిస్ట్రేషన్ ప్రారంభించారు.

# హైదరాబాద్

## యుద్ధ ప్రాతిపదికన పైపులైన్ మరమ్మత్తులు!!

● **నీటి లీకేజీలను అరికట్టండి.. ప్రజలకు ఇబ్బంది కలగనివ్వకండి** ● **లీకేజ్ కనిపిస్తే ఫోటో తీసి 9392483959 పంపండి** ● **మేయర్ మహంకాళి స్వామి**



**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 28 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం నగరంలో నీటి సరఫరా పైపులైన్ల లీకేజీలను యుద్ధ ప్రాతిపదికన అరికట్టాలని మేయర్ మహంకాళి స్వామి అధికారులను ఆదేశించారు. శనివారం శారదా నగర్ పీజీ కళాశాల ఎదుట డిస్ట్రిబ్యూషన్ పైపులైన్లలో ఏర్పడిన లీకేజీ మరమ్మత్తు పనులను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. ఈ లీకేజీ వల్ల ప్రశాంత్ నగర్ నుండి పవర్ హౌజ్ కాలనీ వరకు దాదాపు నాలుగు డివిజన్లలో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడటంతో, శనివారం సాయంత్రం లోపు పనులు పూర్తి చేసి ఆదివారం నుండి సరఫరాను యధాతథంగా కొనసాగించాలని స్పష్టం చేశారు. నగరంలో ఎక్కడైనా లీకేజీలను గుర్తిస్తే ప్రజలు వెంటనే ఫోన్ నెంబర్ 9392483959 కు సమాచారం ఇవ్వాలని, ఫోటో తీసి వాట్సాప్ ద్వారా లొకేషన్ పంపాలని కోరారు. మునిసిపల్ సేవల్లో ఎలాంటి లోపాలు ఉన్నా ఇదే నెంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చని ఆయన సూచించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలు నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని, ప్రతి కనెక్షన్‌కు నీటిని నిలిపివేసే వాల్వ్‌ను తప్పనిసరిగా అమర్చుకోవాలని మేయర్ కోరారు. వేసవిలో నీటి కొరత తలెత్తకుండా పక్కా కార్యాచరణ ప్రణాళికతో అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు.

## ప్రజలు తమ ఆరోగ్యం పై అప్రమత్తంగా ఉండాలి

**-శాసనసభ్యులు అరికేపూడి గాంధీ**





**శేరిలింగంపల్లి,మార్చి 28 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని బాపునగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక” కార్యక్రమంలో భాగంగా 99 రోజుల పాటు నిర్వహించనున్న ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పీఏసీ ఛైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శిబిరంలో నేత్ర, దంత, ఎముకలు, జనరల్ వైద్య సేవలతో పాటు మహిళలకు ప్రత్యేక వైద్య పరీక్షలు అందిస్తున్నట్లు తెలిపారు. రొమ్ము క్యాన్సర్, నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తూ మొత్తం 33 రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండి ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిబిరానికి వచ్చిన రోగులను వ్యక్తిగతంగా పలకరించి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆధునిక జీవనశైలి, ఆహారపు అలవాట్ల మార్పుల కారణంగా వ్యాధులు పెరుగుతున్నాయని, చిన్న సమస్యలను కూడా నిర్లక్ష్యం చేయకుండా ముందస్తుగా వైద్య పరీక్షలు చేయించుకోవడం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ఉమా దీపిక, డాక్టర్ రాకేష్, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, యాదా గౌడ్, రఘునాథ్ రెడ్డి, రవీందర్ గౌడ్, కొయ్యడ లక్ష్మణ్ యాదవ్, గఫుర్ తదితర నాయకులు, వైద్య సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## డీలిమిటేషన్ ఎఫెక్ట్: ఏపీలో ఓట్లు రావాలంటే రాటు దేలాల్సిందే..!

నాయకుల గెలుపు అనేది ఓట్ల ఆధారంగానే ఉంటుంది. ప్రజాస్వామ్యంలో ఈ మాటకు తిరుగులేదు. అ యితే.. పరిస్థితులు అన్నీ ఒకేలా ఉండవు. ప్రస్తుతం మారుతున్న పరిణామాలు.. కొత్తగా వస్తున్న సెగ్మెం ట్లను పరిశీలిస్తే... నాయకులు రాటు దేలాల్సిన అవసరం ఉంది. ఇప్పటి వరకు పార్టీల తరఫున నాయకు లు నిలబడుతున్నారు. పార్టీ అండ లేదా.. సామాజిక వర్గాల బలంతోనో నెట్టుకువస్తున్నారు. ఇది నాయకులకు వరంగా మారింది. అయితే.. ప్రస్తుతం మారుతున్న పరిస్థితులు నాయకులను రాటు దేల్చేలా మారనున్నాయి. ప్రస్తుతం ఒక్కొక్క అసెంబ్లీ నియోజకవర్గంలో 2.3 లక్షల మందికి పైగా ఓటర్లు ఉన్నారు. కొన్ని చోట్ల ఇది అంతకన్నా ఎక్కువగానే ఉంది. పైగా.. వివిధ సామాజిక వర్గాలు.. తటస్థ ఓటర్లు కూడా ఎక్కువగా ఉంటారు. తద్వారా.. గెలుపు గుర్రం ఎక్కడంలో నాయకులు రెండు కారణాలను పరిగణనలోకి తీసుకుని వాటిపైకసరత్తు చేసి.. విజయం దక్కించుకుంటున్నారు. . ఇక, ఇప్పటి వరకు ఉన్న ఎన్నికల ప్రక్రియను గమనిస్తే.. తటస్థ ఓటరు వేయాలంటే.. వేస్తున్నారు.. లేదంటే లేదు. నాయకులపై పెద్దగా ఇష్టం లేని వారు ఓటింగుకు దూరంగా ఉంటున్నారు. కానీ.. ఇప్పుడు నియోజకవర్గాల విభజన జరిగితే.. ఒక్కొక్క నియోజకవర్గానికి 2029లో ఓటర్ల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుంది. అంటే.. ఒక నియోజకవర్గంలో ప్రస్తుతం ఉన్న ఓటర్ల సంఖ్య 2.3 నుంచి 2.5 లక్షలుగా ఉంటే.. రాబోయే రోజుల్లో ఇది 1.3 లక్షలకు కుదింపు జరుగుతుంది.. కొత్త, పాత నియోజకవర్గాల్లో కూడా.. ఓటర్ల సంఖ్య లక్షా 30 వేల నుంచి లక్షా 50 వేల మధ్య మాత్రమే ఉంటుంది. ఉదాహరణకు 2024 ఎన్నికల్లో 4.13 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. ఒక్కొక్క నియోజకవర్గానికి 2.3 లక్షల మంది ఓటర్లు తేలారు. కానీ, వీరినే 263 నియోజకవర్గాలకు సర్దుబాటు చేస్తే.. 1.3 లక్షల మంది మాత్రమే వస్తారు. దీంతో ఓటర్ల సంఖ్య తగ్గడంతోపాటు.. నాయకులపై విశ్లేషణలతోపాటు నిశితమైన పరిశీలన ఉంటుంది. తటస్థ ఓటర్లు కూడా.. ఆలోచించుకునే అవకాశం ఉంటుంది. తద్వారా.. నిజాయితీ, నిబద్ధత ఉన్న నాయకులకు మాత్రమే పట్టం కట్టే అవకాశం ఉంటుంది. దీనిని దృష్టిలో పెట్టుకుని నాయకులు రాటు దేలాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అంతేకాదు.. ప్రజలకు మరింత చేరువ కావాలి. ఎప్పుడైతే.. ఓటు వేసేవారి సంఖ్య తగ్గుతుందో.. అప్పుడు ఆటోమేటిక్‌గా నాయకులకు బాధ్యతలు కూడా పెరుగుతాయి. సో.. దీనిని దృష్టిలో పెట్టుకోవాల్సిన అవసరం నాయకులు ఉంటుంది.

## పుట్టపర్తి నారాయణచార్యులకు ఘన నివాళులు



**విజయవాడ పశ్చిమ మార్చి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద పుట్టపర్తి నారాయణచార్యులు జయంతి సందర్భంగా అదనపు కమిషనర్ (జనరల్)ఏ. రవీంద్రరావు పుట్టపర్తి నారాయణచార్యుల చిత్రపటానికి పూలమాలలు వేసి, సిబ్బందితో నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ (జనరల్) ఏ. రవీంద్ర రావు మాట్లాడుతూ పుట్టపర్తి నారాయణచార్యులు తెలుగు సాహిత్య రంగానికి చేసిన సేవలు అపారమని తెలిపారు. వారి రచనలు సాంప్రదాయ విలువలను ప్రతిబింబిస్తూ, భాషా వైభవాన్ని ప్రపంచానికి పరిచయం చేశాయని కొనియాడారు. యువత ఆయన రచనలను అధ్యయనం చేసి, సాంస్కృతిక వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొని పుట్టపర్తి నారాయణచార్యులకు నివాళులర్పించారు.

## శుద్ధమైన తాగునీరు ప్రజలకు అందుబాటులో వుండేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

### -ఎంపిడిఓ జీ.శ్రీను



**పెనుగంచిప్రోలు,మార్చి 28( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. శ్రీను , పంచాయతీ కార్యదర్శి ఎ. కృష్ణారావు , ఎం. తిరుపతి రావు మరియు ఇంజినీరింగ్ అసిస్టెంట్ వీరయ్య లు సుబ్బాయగూడెం స్వర్ణ గ్రామంలో నిర్వహిస్తున్న చలివేంద్రాన్ని శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా చలివేంద్రంలో అందిస్తున్న తాగునీటి సౌకర్యాలపై సమీక్ష నిర్వహించి, ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేశారు. అదేవిధంగా, నీటి నాణ్యతను నిర్ధారించుటకు వాటర్ టెస్ట్‌ను కూడా స్వయంగా పరిశీలించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీటి సరఫరా సక్రమంగా కొనసాగించేందుకు సంబంధిత సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఎంపీడీఓ శ్రీను ఆదేశించారు.



# అమరావతి గ్రోత్ ఇంజన్ అవుతుంది..

- రైతుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి..
- అమరావతి రాజధాని తీర్మానంపై శాసన సభలో ఎమ్మెల్యే సుజనా చౌదరి ..



**విజయవాడ పశ్చిమ మార్చి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అమరావతి సీఎం చంద్రబాబు నాయుడు బ్రెయిన్ చైల్డ్ కానీ తర్వాత జరిగిన పరిణామాలు వల్ల అమరావతి అభివృద్ధి కుంటుబడింది. గత ప్రభుత్వ విధానం వల్ల రాజధాని రైతుల్లో భయం తొలిగించేందుకు ఈ బిల్లును తీసురావడం జరిగింది. 2014 రాష్ట్ర విభజన బిల్లు ప్రజాస్వామ్య యుతంగాలేదు. అప్పటి పాలకులు పార్లమెంట్ లో ఏపీ కి చెందిన 16 మంది ఎంపీ లను సస్పెండ్ చేసి అన్యాయంగా బిల్లు ను పాస్ చేశారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత శివరామకృష్ణ కమిటీ నివేదిక ఆధారంగా అమరావతి నీ రాజధానిగా ప్రకటించారు. నాడు శాసనసభ, శాసనమండలి లోని అన్ని పార్టీలు అమరావతి రాజధానిని ఆమోదించారు. అందరూ నాడు సభలో ఆమోదించారు. నాడు కేంద్రంలో ఆ శాఖకు ఇంచార్జిగా ఉన్న నేను సర్వే ఆఫ్ ఇండియా ద్వారా అమరావతి నీ ఇండియా మ్యాప్ లో పొందుపరచే విధంగా చేసామని సుజనా చౌదరి గుర్తు చేశారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం దేవాలయంతో సమానమైన శాసన సభలో చేసిన చట్టాన్ని తుంగలో తొక్కి ఇష్టానుసారం గా 3 రాజధానుల బిల్లులు తెచ్చారు..పార్లమెంట్ కు తెలియపర్చకుండా 3 రాజధానుల చట్టాన్ని తెచ్చే అధికారం లేకపోయినా నాటి పాలకులు వందల కోట్ల ప్రభుత్వ ధనాన్ని వృధా చేశారు. అప్పట్లో మూడు రాజధానుల పేరుతో తప్పుడు పనులు చేసిన వారిని గుర్తించాలి. ఇప్పటికీ సుప్రీం కోర్టులో పెండింగ్ లో ఉన్న కేసులను సైతం ప్రభుత్వం సరిచేయాల్సి ఉంది..ప్రభుత్వం రాజధాని రైతుల సమస్యల పరిష్కారము కోసం ఒక టాస్క్‌ఫోర్స్ కమిటీని నియమించి ప్రత్యేక వెబ్ సైట్ ఏర్పాటు చేసి రైతుల గ్రీవెన్స్ లను నెల నెలా పరిష్కారానికి కృషి చేయాలి.. అమరావతే శాశ్వత రాజధాని... క్వాంటమ్ కంప్యూటింగ్ హబ్ వంటి సంస్థల ఏర్పాటు ద్వారా రాబోయే కాలంలో వరల్డ్ ఎకానమీ హబ్‌గా అమరావతి మారుతుంది. శ్రీ ప్రజలు అమరావతి నీ రాజధానిగా కాకుండా గ్రోత్ ఇంజన్ గా చూడాలి. అమరావతే శాశ్వత రాజధాని గా ఉండాలని సుజనా చౌదరి అన్నారు.

# వ్యర్థ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**





**విజయవాడ పశ్చిమ మార్చి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వ్యర్థ రహిత సమాజాన్ని నిర్మించాలని పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని, శనివారం ఉదయం వాంబే కాలనీలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతినెల స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జరుపుకుంటున్నామని ఈ కార్యక్రమంలో స్వచ్ఛ సర్వేక్షన్ లో విజయవాడ నగరపాలక సంస్థ వేరే రాష్ట్రాలలో నగరాల కంటే ఒక అడుగు ముందుంటుందని, ఈ నెల స్వర్ణాంధ్ర స్వచ్ ఆంధ్ర కార్యక్రమంలో ముఖ్య అంశం " వ్యర్థ రహిత సంస్థలు" గా ప్రభుత్వ ఆదేశాల మేరకు జరుపుకుంటున్నామని అన్నారు. వ్యర్థ రహిత సంస్థలుగా విజయవాడ నగరపాలక సంస్థ ఉండాలంటే ప్రతి ఒక్క సంస్థ అవి పాఠశాలలు కావచ్చు ఉద్యోగ వ్యవస్థలు కావచ్చు నగరంలో ఉండే ప్రతి ఒక్క సంస్థలో వ్యర్థాలను సక్రమంగా నిర్వహించటం అని అన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం వల్ల చిన్నపిల్లల దగ్గర నుండి పెద్దవాళ్ల వరకు అన్ని అంశాలపై అన్ని విధాలుగా అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. తదుపరి అక్కడికి వచ్చిన వారికి యాంటి లార్వే ఆపరేషన్లు, సింగిల్ యూస్ ప్లాస్టిక్ ప్లాస్టిక్ నిషేధం మరియు పర్యావరణహితమైన వస్తువులనే వాడటం, ఇంటిలోనే ఎరుగలను తయారు చేసుకోవడం, మిద్దె పైన కూరగాయలను పండించడం వంటి అంశాలపై అవగాహన కల్పించే స్టాల్స్ ను పరిశీలించారు. వ్యర్థ రహిత సంస్థల కొరకు ప్రజలందరికి అవగాహన కల్పించే విధంగా ర్యాలీ ద్వారా నినాదాలతో స్వర్ణాంధ్ర స్వచంద్ర కార్యక్రమం ర్యాలీని కమిషనర్ ధ్యాన చంద్ర జండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో పాల్గొన్న ప్రజలు, విద్యార్థులు, వ్యర్థాలను ఎలా నిర్వహించాలి, తడి చెత్త పొడి చెత్త ఎలా వేరు చేయాలి అంటే అంశాలపై నినాదాలతో ఆ ప్రాంతంలో గల సంస్థలకు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) డాక్టర్ డి.చంద్రశేఖర్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు, చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్, జోనల్ కమిషనర్‌కె. ప్రభుదాస్, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) ఎం. విజయలక్ష్మి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, సి డి వో జగదీశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

# కృష్ణా మిల్క్ యూనియన్ 36 వ సర్వ సభ్య సమావేశం నిర్ణయం

- పాల సేకరణ ధర పెంపు
- భారత దేశంలోనే అత్యధిక పాల సేకరణ
- ధర మరియు బోనస్ చెల్లిస్తున్న కృష్ణా మిల్క్ యూనియన్



**విజయవాడ పశ్చిమ మార్చి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణా మిల్క్ యూనియన్ ఫ్యాక్టరీ ఆవరణ లో 36 వ సర్వ సభ్య సమావేశం ఛైర్మన్ చలసాని ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సర్వ సభ్య సమావేశం సందర్భముగా ఛైర్మన్ చలసాని ఆంజనేయులు సభను ఉద్దేశించి మాట్లాడుతూ రైతు పక్షపాతిగా పేరుపొందిన కృష్ణా మిల్క్ యూనియన్, మరోసారి పాడి రైతులకు మరింత తోడ్పాటును అందించాలనే కృత నిశ్చయంతో సమితి పాల సేకరణ ధరను లీటరుకు 10% వెన్న గల పాలకు కేజీ ఫ్యాట్ కు రూ.30/- రేటును పెంచి, కేజీ ఫ్యాట్ కు రూ 850 /- గా, మరియు ఆవు పాలు టోటల్ సాలిడ్స్ కి రూ 20 పెంచి రూ 310 గా నిర్ణయించి ఏప్రిల్ 1.2026 నుండి అమలుపరుచుటకు సర్వ సభ్య సమావేశం నిర్ణయము తీసుకుందని పత్రికా ముఖంగా తెలియజేసారు. ఈ పెంచిన పాలసేకరణ ధర మరియు బోనస్ తో కలిపి సమితి పాడి రైతులకు కేజీ ఫ్యాట్ కు రూ 935 /- ను కృష్ణా మిల్క్ యూనియన్ చెల్లించభోతుందని, ఇది దేశంలోనే పాడి రైతులకు చెల్లిస్తున్న అత్యధిక ధర అని ఈ సందర్భముగా తెలియజేసారు. ఈ సందర్భముగా కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ మాట్లాడుతూ సమితి పాడి రైతులకు 2025-26 ఆర్థిక సంవత్సరమునకు గాను మూడవ విడత బోనస్ (డిసెంబర్ -25 నుండి మార్చి -26 వరకు) 10% క్రింద సుమారు 15 కోట్ల రూపాయలను పాడి రైతులకు ఏప్రియల్ మాసములో చెల్లిస్తామని ప్రకంటించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మూడు విడతలగా సుమారు 45 కోట్ల రూపాయల బోనస్ ను పాడి రైతులకు అందించటం జరిగింది అని ఈ సందర్భముగా తెలియజేసారు. ఈ సందర్భముగా గత 7 సంవత్సరములలో సమితి సాదించిన ప్రగతిని ఈ సందర్భముగా వివరించారు రూ. 716 కోట్లు వార్షిక టర్నోవర్ను రూ. 1265 కోట్లకు పెంచడం (77% వృద్ధి) జరిగింది.రూ. 96 కోట్ల సమితి మిగులు నిధులను రూ. 250 కోట్లుకు పెంచడం చేయడం.సమితి స్థిరాస్తులను రూ. 64 కోట్ల నుండి రూ. 320 కోట్లుకు పెంచడం జరిగిందని వెల్లడించారు.సమితి వార్షిక స్థూల లాభం రూ. 75 కోట్లను రూ. 137 కోట్లకు పెంచడం జరిగింది పాడి పరిశ్రమ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం 10 కోట్ల సబ్సిడీ ఇవ్వడం హర్షణీయమని, ఈ సందర్భముగా కూటమి ప్రభుత్వమునకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పశువుల సంరక్షణతో పాటు గ్రామాలన్నీ ఆర్గానిక్ (సేంద్రియ) పద్ధతుల వైపు మళ్లేలా యూనియన్ ప్రోత్సహిస్తోందని తెలిపారు. కృష్ణా మిల్క్ యూనియన్ విద్యుత్ ఖర్చులను గణనీయంగా తగ్గించే దిశగా 10 మెగా వాట్ల సోలార్ ప్లాంట్ ను ఏర్పాటు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వమునకు విన్నవించుటకు సర్వ సభ్య సమావేశము తీర్మానించిందని ఈ సందర్భముగా తెలియజేసారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో రూ.10 లక్షల వ్యయంతో పశువుల వసతిశాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో, కృష్ణా మిల్క్ యూనియన్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు నాలుగు నియోజకవర్గాలలో ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ పథకమును మంజూరు చేసినందుకు గాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కి ఈ సందర్భముగా కృష్ణా మిల్క్ యూనియన్ తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.కృష్ణా మిల్క్ యూనియన్ పాడి రైతు కుటుంబాల సంక్షేమం, పశువుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి, రాష్ట్ర ప్రభుత్వం సహకారం తో పాడి రైతుల ఆర్థికాభివృద్ధికి మరింత కృషి చేస్తుందని ఈ సందర్భముగా తెలిపారు. ఈ కార్యక్రమములో మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర బాబు , సమితి పాలకవర్గ సభ్యులు, ట్రస్ట్ సభ్యులు, ఫీడ్ కమిటీ సభ్యులు, సంఘ అధ్యక్షులు, సమితి అధికారులు మరియు సమితి సిబ్బంది పాల్గొన్నారు.

# సబ్ స్టేషన్ శంకుస్థాపనలో ఎమ్మెల్యే సుజనా చౌదరి.



**విజయవాడ పశ్చిమ మార్చి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి )** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని భవానీపురం పోలీస్ కాలనీలో నూతన విద్యుత్ సబ్ స్టేషన్ కు పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి శంకుస్థాపన చేశారు.. శనివారం ఆయన స్తానిక కూటమి నాయకులతో కలిసి 43 వ డివిజన్ లో నూతనంగా నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ కు భూమి పూజ చేసి శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా సుజనా చౌదరి మాట్లాడుతూ 42, 43, 44, 45 డివిజన్ల పరిధిలో ప్రస్తుతం ఉన్న సబ్ స్టేషన్ కు లోడ్ ఎక్కువ కావడంతో విద్యుత్ సరఫరాలో ఓవర్ లోడ్ రావడం, సరఫరాలో ఎగుడు దిగుడు సమస్యలు వస్తున్నాయి.. ఈ సమస్యలను అధికమించేందుకు నూతన సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.. నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం 6.2 కోట్ల హడ్కో నిధులతో ఇక్కడ విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేసుకోవడం శుభసూచకం, రాబోయే వేసవి నీ దృష్టిలో ఉంచుకుని అతి తక్కువ సమయంలోనే పనులు పూర్తి చేసి సబ్ స్టేషన్ ను అందుబాటులోకి తీసుకు రావాలని కోరామనీ తెలిపారు. విద్యుత్ ను ఆదా చేస్తే. ఉత్పత్తి చేసినట్లే నని ప్రతి ఒక్కరూ ఆ దిశగా ఆలోచించాలనీ కోరారు.. ఈ సబ్ స్టేషన్ ఏర్పాటు ద్వారా రామరాజ్యనగర్ సెక్షన్ పరిధిలోని 42, 43, 44, 45, డివిజన్ల ప్రజలకు ఉపయుక్తంగా ఉంటుందనీ తెలిపారు.. కార్యక్రమంలో ఏపీ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ లిమిటెడ్ ఈఈ కొండలరావు, డీఈ గోవిందరాజులు , మాజీ కార్పొరేటర్లు అబ్దుల్ ఖాదర్, బుల్లా విజయ్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం ఎస్ బేగ్, జనసేన నాయకురాలు తిరుపతి అనూష తదితరులు పాల్గొన్నారు..

## స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా ఇంద్రకీలాద్రిపై నిర్వహించిన పారిశుధ్య సేవలు



**విజయవాడ పశ్చిమ మార్చి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్వచ్ఛ భారత్ అభియాన్‌లో భాగంగా విజయవాడ ఇంద్రకీలాద్రి పైన శనివారం భారీ పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుర్గమ్మ ఆలయ ఈవో (కార్యనిర్వహణాధికారి), పాలకమండలి చైర్మన్, ధర్మకర్త మండలి సభ్యులు మరియు ఆలయ సిబ్బంది అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారుపరిసరాల పరిశుభ్రతే పరమాత్మకు మనం అర్పించే నిజమైన సేవ" అనే నినాదంతో ఇంద్రకీలాద్రి ప్రాంగణమంతా శుభ్రం చేశారు. భక్తులకు స్వచ్ఛమైన మరియు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగింది. ఈవో మరియు చైర్మన్: సిబ్బందికి మరియు భక్తులకు మార్గనిర్దేశం చేశారు. ధర్మకర్త మండలి: ఆలయ అభివృద్ధిలో భాగంగా పారిశుధ్యానికి పెద్దపీట వేయాలని, ప్లాస్టిక్ రహిత క్షేత్రంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. సిబ్బంది: ఆలయ ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులు సమన్వయంతో కొండపై ఉన్న అన్ని మార్గాలను, క్యూ లైన్లను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంద్రకీలాద్రి పవిత్రతను కాపాడాలని కోరారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు

**ప్రభుత్వం ఇచ్చిన సమయాల్లో మాత్రమే బార్/వైన్స్ ఓపెన్ చెయ్యాలి**

**బార్/వైన్ షాపులు యజమానులకు కొత్తపేట సి ఐ హెచ్చరిక**



**విజయవాడ పశ్చిమ మార్చి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొత్తపేట పోలీసు స్టేషన్ పరిధిలోని కొంతమంది బార్/వైన్ షాపులు యజమానులు సమయా పాలన పాటించకుండా తెల్లవారు జామున అమ్మకాలు సాగిస్తున్నట్టు వచ్చిన ఫిర్యాదులు వల్ల కొత్త పేట సీ ఐ కొండలరావు బార్ / వైన్ ఓనర్స్ మరియు స్టాఫ్ కి శనివారం ఉదయం మీటింగ్ ఏర్పాటు చేశారు. బార్/వైన్స్ కి ప్రభుత్వం ఇచ్చిన సమయాలకు లోబడి అమ్మకాలు చెయ్యాలని గట్టుగా హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు షాపులు ముందుమద్యం త్రాగి వాహనం నడిపితే జైలు శిక్ష మరియు జరిమానా అనే ఫ్లెక్సీ లు పెట్టించాలి .అదేవిధంగా టైమ్ టూ టైమ్ మాత్రమే బార్స్ అండ్ వైన్స్ తెరవాలి లేనియడల అట్టి వారి పై కేసులు పెట్టి వారి యొక్క లైసెన్స్ ను కాన్సల్ చేపిస్తామని మరియు ఎవరి బార్/వైన్ ల వద్ద పార్కింగ్ రోడ్డు పై చేయకుండా పార్కింగులో సెక్యూరిటీ పెట్టుకొని పార్కింగ్ చేయించవలసిందిగా సూచించారు.

## ప్రతి సంస్థ వ్యర్థ నిర్వహణ ఖచ్చితంగా చేయాలి

**- తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్**






**విజయవాడ పశ్చిమ మార్చి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రతి సంస్థ వ్యర్థ నిర్వహణ ఖచ్చితంగా చేయాలని తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర స్వచాంధ్ర కార్యక్రమాన్ని సర్కిల్ 3 పరిధిలో నాగార్జున నగర్, వియంసి పార్క్ వద్ద జోనల్ కమిషనర్ కే.షమ్మీ శనివారం ఉదయం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం రాష్ట్రాన్ని పరిశుభ్రంగా, సుస్థిరంగా తీర్చిదిద్దే దిశగా ముఖ్యమైన అడుగని తెలిపారు. ప్రజల సహకారం లేకుండా ఈ కార్యక్రమం విజయవంతం కావడం సాధ్యం కాదని, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనే బాధ్యత తీసుకోవాలని సూచించారు. కేవలం ఇంటిని కాకుండా వారు పని చేసే సంస్థల్లో కూడా ఎటువంటి వ్యర్థాలు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ పురోగతికి ముఖ్యంగా విజయవాడ నగరపాలక సంస్థ పురోగతికి ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. పర్యావరణ పరిరక్షణ, శుభ్రత, ఆరోగ్యకర జీవన విధానం కోసం ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో యువత, మహిళలు, స్వచ్ఛంద సంస్థలు చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం ద్వారా మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కే. షమ్మీ తో పాటు నగరపాలక సంస్థ అధికారులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ గోపాల నాయక్ , సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆర్థిక సాధికారతకు స్వయం ఉపాధి చేయూత

- రైజ్ శిక్షణ కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లను సద్వినియోగం చేసుకోండి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**ఇబ్రహీంపట్నం, మార్చి 29(వార్తా ప్రభ ప్రతినిధి):** మహిళల ఆర్థిక సాధికారతకు, సుస్థిర భవిష్యత్తుకు స్వయం ఉపాధి మార్గాలు చేయూతనిస్తాయని ఈ నేపథ్యంలో రైజ్ శిక్షణ కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లను సమర్థవంతంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. కలెక్టర్ లక్ష్మీశ శనివారం గుంటుపల్లిలోని రైజ్ కేంద్రం ఆధ్వర్యంలో నడుస్తున్న టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. రోజుకు రెండు బ్యాచ్‌లు చొప్పున 30 రోజుల పాటు జరిగే శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలతో మాట్లాడి.. శిక్షణ ప్రగతి, వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ మహిళలు నేర్చుకున్న నైపుణ్యాలను ఉపాధిగా మార్చుకుని ఆర్థికంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ప్రభుత్వం అందిస్తున్న శిక్షణ, సహాయక కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మహిళలు పొందుతున్న శిక్షణను కేవలం నేర్చుకోవడానికే పరిమితం కాకుండా, ఆచరణలోకి తీసుకువచ్చి ఆదాయ మార్గాలుగా మార్చుకోవాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల ద్వారా బ్యాంకు రుణాలు, ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలను వినియోగించుకుని పారిశ్రామిక, వ్యాపార యూనిట్లు ప్రారంభించాలన్నారు. కలెక్టర్ లక్ష్మీశ.. గొల్లపూడిలోని డీఆర్‌డీఏ కార్యాలయ ఆవరణంలో జరుగుతున్న బ్యూటీషియన్ శిక్షణ కార్యక్రమాన్ని కూడా పరిశీలించారు. మహిళలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ద్వారా స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు కృషిచేస్తున్న జన్ శిక్షణ్ సంస్థాన్ (జేఎస్‌ఎస్) ఈ కార్యక్రమానికి ఊతమిచ్చింది. కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో స్థిరమైన వ్యాపారాల విస్తరణకు సహకారి అయిన సంపన్నకారి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. టాప్ - 150 స్వయం సహాయక సంఘాల వ్యాపారాలకు ఇంక్యుబేషన్ సహకారం లభించే ఈ కార్యక్రమానికి ఏప్రిల్ 15 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. రూ. 15 లక్షల వరకు గ్రాంట్లు, దిశానిర్దేశం, వ్యాపార పరిధిని పెంచుకునేందుకు ఈ కార్యక్రమం వీలుకల్పిస్తుంది.కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, జేఎస్‌ఎస్ డైరెక్టర్ పూర్ణిమ, రిసోర్స్ పర్సన్ వై.భవాని తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధాని

**అసెంబ్లీలో ఎమ్మెల్యే సుజనా చౌదరి**



**విజయవాడ పశ్చిమ మార్చి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని కొనసాగిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానంపై విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి హర్షం వ్యక్తం చేశారు.అసెంబ్లీ వేదికగా ఆయన మాట్లాడుతూ అమరావతి అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ముఖ్య మంత్రికి అభినందనలు:- అమరావతిని రాజధానిగా అభివృద్ధి చేయాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మానస పుత్రికని, ఈ బిల్లును ప్రవేశపెట్టినందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వ వైఫల్యాలు:- 2019లో వచ్చిన ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించి అమరావతిని కుంటుపరిచిందని,మూడు రాజధానుల పేరుతో ప్రజల్లో అయోమయం సృష్టించిందని విమర్శించారు.

**చట్టబద్ధమైన రాజధాని:-** విభజన చట్టం సెక్షన్ 5 ప్రకారం అమరావతిని రాజధానిగా గుర్తించారని, గతంలో తాము కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్‌లో కూడా అమరావతిని రాజధానిగా పొందుపరిచామని గుర్తు చేశారు.ఆర్థిక తోడ్పాటు:- గతంలో అరుణ్ జైట్లీ గారి సహకారంతో అమరావతికి క్యాపిటల్ గెయిన్ ట్యాక్స్ మినహాయింపులు,వరల్డ్ బ్యాంక్ నిధులు వచ్చాయని,ఎన్నో కేంద్ర సంస్థలు ఇక్కడ స్థలాలను కొనుగోలు చేశాయని తెలిపారు.

**రైతులకు న్యాయం:-** రాజధాని కోసం భూములిచ్చిన రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, వారందరికీ న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.రైతుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వెబ్‌సైట్ ఏర్పాటు చేయాలని సూచించారు.భవిష్యత్ ఆశలు:- అమరావతి కేవలం రాజధాని మాత్రమే కాదని,రాబోయే రోజుల్లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఒక కీలక కేంద్రంగా ఎదగబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పన్ను చెల్లింపులకు ఆదివారం కూడా సచివాలయాలు అందుబాటులో ఉంటాయి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**

**విజయవాడ పశ్చిమ మార్చి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం కల్పించిన ఆస్తిపన్నుపై 50 శాతం వడ్డీ రాయితీ సౌకర్యాన్ని ప్రజలు వినియోగించుకోవడానికి మార్చ్ 31, 2026 చివరి తేదీ కావున క్యాష్ కౌంటర్లలో రద్దీ ఎక్కువగా ఉన్నందున, ప్రజల సౌకర్యార్థం ఆదివారం సచివాలయాలు ఉదయం 9 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు అందుబాటులో ఉంటాయని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇంటి మరియు ఖాళీ స్థల పన్ను బకాయిలు ఏక మొత్తంలో చెల్లించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కల్పించిన 50 శాతం వడ్డీ రాయితీని పొందటానికి నగరంలోని క్యాష్ కౌంటర్లు ఉదయం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు అందుబాటులో ఉండటమే కాకుండా ప్రజల సౌకర్యం సచివాలయాలు కూడా ఉదయం 9 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. కావున ప్రజలందరూ పన్ను చెల్లింపులకు నగర పరిధిలో గల 286 సచివాలయాల్లో కూడా చెల్లించవచ్చని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన 50 శాతం వడ్డీ రాయితీని పొందవచ్చని, ఈ సదవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా విన్నవించారు.

## ఉండాలి! ఉండాలి!



పనులలో నైపుణ్యము
సమస్యల పరిష్కారము
కష్టాలను ఎదురించే
గుండె ధైర్యముండాలి
పవిత్రమైన హృదయము
అనుదినము ఆనందము
జీవితాల్లో ఉండాలి
భగవంతుని కనికరము
వృత్తిలోన అంకితము
అడుగడుగునా త్యాగము

ఉండాలి మంచితనము
అదే కదా గొప్పదనము
మాటల్లో మాధుర్యము
చేతల్లో ఆదర్శము
ఉండాలి ఖచ్చితంగా
మనసుల్లో ప్రేమగుణము

**-గద్వాల సోమన్న,**
గణితోపాధ్యాయుడు,
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

## ఖిల్లా హాజరత్ గాలిబ్ షహీద్ దర్గా భూములు కాపాడండి



**ఇబ్రహీంపట్నం, మార్చి 29(వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లి ఖిల్లా పై ఉన్న హజరత్ గాలిబ్ షహీద్ దర్గా సంబంధించిన భూములు అన్యాక్రాంతమై ఉన్నాయని వాటిని కాపాడి దర్గా అభివృద్ధికి ఉపయోగపడేలా చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అహెలే సున్నతుల్ జమాత్ కన్వీనర్ అల్తాఫ్ బాబాకు దర్గా ముజావర్లు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దర్గాకు వందల ఎకరాల భూములు ఉన్న ఉరుసు మహోత్సవం ఘనంగా నిర్వహించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.వందల ఎకరాలు కోట్ల రూపాయల విలువైన భూములు ఉన్నాయని, వాటి ద్వారా కనీస ఆదాయం దర్గాకు కానీ, ముజావర్ కుటుంబాలకు కానీ లభించడం లేదని అన్నారు.అనంతరం అల్తాఫ్ బాబా మాట్లాడుతూ దర్గా భూములను ప్రభుత్వం పిపిపి పద్ధతిలో తీసుకొని పరిశ్రమలు ఏర్పాటు చేసి, పరిశ్రమలలో ముజావర్లకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని,దర్గా ఉరుసు ఉత్సవాలకు ఆదాయ మార్గాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు వారు ఎక్విజేషన్ ని రద్దు చేసి లీజు పద్ధతి ద్వారా వచ్చే ఆదాయంతో 150 మంది ముజావర్ల జీవితాలను వారి సంక్షేమానికి దర్గా అభివృద్ధికి తోడపడుతుందని కోరారు. 150 మంది కుటుంబాలకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది సయ్యద్ ఖాజాకిర్మని, సయ్యద్ గాలిబ్ షాహిద్, సయ్యద్ అహమ్మది, సయ్యద్ జబ్బార్,సయ్యద్ రెహమాన్, ముజావర్స్ కమిటీ పాల్గొన్నారు.

## ఎస్.బి.ఐ ఎస్.జీ .ఎస్.పి గ్రూప్ టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ పథకం కింద చెక్కుల పంపిణీ







**విజయవాడ పశ్చిమ, మార్చి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ ప్రాంగణం ప్రాంగణం లో 28 మార్చి 2026న విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతి నిధుల సమక్షం లో చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ చెక్కులను కార్పోరేషన్ అదనపు కమిషనర్ (జనరల్) జి. రవీంద్ర రావు, అకౌంట్స్ ఆఫీసర్ శ్రీ బి.ఎస్.ఎన్. మూర్తి గ లబ్ధిదారులకు అంద జేశారు.ఈ కార్యక్రమం లో ఎస్‌బీఐ అధికారులు ఎన్. శ్రీనివాసరావు ప్రాంతీయ మేనేజర్, విజయవాడ వెస్ట్, ఎం. భాస్కర్ రావు చీఫ్ మేనేజర్ (డిపాజిట్స్.. వీఏఎస్)ఎస్. శివరాం, బ్రాంచ్ మేనేజర్, కార్పొరేషన్ బ్రాంచ్ఎస్‌బీఐ ఎస్‌జీఎస్‌పి గ్రూప్ టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ పథకం కింద లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయబడినవి. ఈ లబ్ధిదారులు పబ్లిక్ హెల్త్ వర్కర్స్ 5, సానిటరీ ఇన్స్పెక్టర్ 1, సానిటరీ మైస్త్రీ 1, ఆయా కుటుంబ సభ్యులు గుండెపోటు, దీర్ఘకాలిక అనారోగ్యం, ఇతర వైద్య కారణాల వల్ల మరణించినవారు ఈ సందర్భంగా మరణించిన వారి కుటుంబ సభ్యులకు అధికారులు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, ఇటువంటి క్లిష్ట సమయం లో ఆర్థిక సహాయం ఎంత ముఖ్యమో వివరించారు. బ్యాంకు వారు బీమా క్లెయిమ్‌లను సమయానికి పరిష్కరించి, బాధిత కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం అందించారు.ఈ పథకం ప్రయోజనాలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో జీత ఖాతాలు నిర్వహిస్తున్న ఉద్యోగులకు అందుబాటు లో ఉంటాయని తెలియజేశారు. ఈ పథకం కింద 62 సంవత్సరాల వయస్సు వరకు (రిటైర్మెంట్ వరకు) బీమా రక్షణ కల్పించబడుతుంది.ముఖ్యంగా, ఈ బీమా కవరేజ్ పూర్తిగా ఉచితంగా, ఎటువంటి ప్రీమియం లేకుండా అందించబడుతుంది.ఈ కార్యక్రమం ద్వారా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగుల సంక్షేమం, సామాజిక బాధ్యత పట్ల తన కట్టుబాటును మరోసారి వెల్లడించింది.ఈ ఆర్థిక సహాయం లబ్ధిదారుల కుటుంబాలకు ఈ క్లిష్ట సమయంలో ఈ పథకం తోడ్పటు అందిస్తుందని వారు తెలిపారు.

## ప్రజా దర్బార్‌తో ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం

**రాష్ట్ర దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ కె.నాగుల్‌మీరా**





**విజయవాడ పశ్చిమ మార్చి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమం దోహదపడుతుందని రాష్ట్ర దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ కె.నాగుల్‌మీరా అన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఆధ్వర్యంలో ప్రతి వారం పశ్చిమ నియోజకవర్గంలో నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమంను 51వ డివిజన్ శ్రీ తేలప్రోలు రాజా హైస్కూల్ వద్ద అప్పలస్వామి వీధి లో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ కె.నాగుల్‌మీరా, జిల్లా గ్రంథాలయ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ ఎంఎస్ బేగ్, తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ ఆశ , నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ సుకాశి కిరణ్‌కుమార్ తదితరులు ప్రజల నుంచి సమస్యలతో కూడిన వినతిపత్రాలు స్వీకరించి అక్కడే ఉన్న అధికారులకు అందజేశారు. ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.ఈ సందర్భంగా రాష్ట్ర దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ కె.నాగుల్‌మీరా మాట్లాడుతూ....గడచిన ఎన్నికల్లో తిరుగులేని విజయాన్ని సొంతం చేసుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కూటమి పార్టీలు టిడిపి, జనసేన, బిజెపిలు అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ప్రజా క్షేత్రంలో ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం ప్రజా శ్రేయస్సు కాంక్షించే గొప్ప నాయకుడు అన్నారు. అధికారంలో ఉన్నప్పటికీ ప్రజల దగ్గరకు ప్రభుత్వం వెళ్లాలని, సమస్యలను ప్రజా దర్బార్ వేదికగా తెలుసుకుని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చారన్నారు. ఈ నేపథ్యంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఆదేశాలతో ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రతి వారం జరుగుతోందని, ప్రజా దర్బార్‌లో వచ్చిన ప్రజా సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎంఎస్ బేగ్ మాట్లాడుతూ...ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రజలంతా వినియోగించుకోవాలన్నారు. అధికారులతో కలసి జరిగే ఈ ప్రజాదర్బార్ కార్యక్రమంలో ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందన్నారు. ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డుల ధరకాస్తులు, ఆరోగ్య పరమైన సమస్యలు, ఇలా అనేక ప్రజా సమస్యలను ప్రజలు ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో తెలియజేయగా ఆయా సమస్యలను నాయకులు అప్పటికప్పుడే అధికారులకు తెలిపారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు కొట్టేటి హనుమతరావు, జిల్లా కార్యదర్శి పిల్లా శ్రీనివాసరావు, 51 డివిజన్ అధ్యక్షులు కుంచం దుర్గారావు , ప్రధాన కార్యదర్శి బేవర రవి , మార్కెట్ యార్డ్ కమిటీ వైస్ ఛైర్మన్ పాల మాధవ, మాజీ కార్పొరేటర్ ఉమ్మడి చంటి , పశ్చిమ నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు షేక్ నసీమ, ప్రధాన కార్యదర్శి పితాని పద్మ , తెలుగు యువత అధ్యక్షలు ఆర్ మాధవ, ఐటీడీపి అధ్యక్షలు చైతన్య టిఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎర్రంశెట్టి పద్మ కుమారి, మైనారిటీ సెల్ అధ్యక్షలు ఎండీ అన్సర్ ,ఉపాధ్యక్షలు సయ్యద్ అలీ , 52 డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఈగల సాంబ, గోలి శ్రీను , 49వ డివిజన్ అధ్యక్షలు బడుగు వెంకన్న, 37వ డివిజన్ అధ్యక్షలు అమర గోపాలకృష్ణ , క్లస్టర్ నాయకులు ప్రభు, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి తమ్మిన శేఖర్ , 54వ డివిజన్ అధ్యక్షలు తారీక్ అజీజ్ , సీనియర్ టీడీపీ మహిళా నాయకురాలు బంక నాగమణి , 42 అధ్యక్షలు పత్తి నాగేశ్వరావు, కో క్లస్టర్ గంగాధర్ నాయకులు బోసు బాబు , స్రవంతి, కామాక్షి, అపర్ణ , మల్లేశ్వరి , దుర్గ , ప్రియాంక భార్గవి ,శాంతి , మట్టి శ్రీలక్ష్మి , బుజ్జి ,గౌరీ , నజీబ్, సత్యం , బాలకృష్ణ , విజయ్ , ఫక్రుద్దీన్ , శ్రీనివాసరావు , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన సి.ఐ. బీవీ శివ ప్రసాద్



**గన్నవరం, మార్చి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఉంగుటూరు సెంటర్ లో ఉన్న ఎస్.ఎస్.ఎస్. బ్లూ స్ప్రింగ్ వారి ఆధ్వర్యంలో చలివేంద్రం(కూలింగ్ వాటర్) ను గన్నవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ బీవీ శివ ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండు వేసవిలో చలివేంద్రం ప్రజల దహార్తిని తీరుస్తుందని, ఇటువంటి మంచి పనులు చేస్తున్న వారిని అందరు ప్రోతహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఉంగుటూరు ఎస్.ఐ. గోవిందు, ప్రముఖ న్యాయవాది సోమేశ్వరరావు, గన్నవరం నియోజకవర్గ ఎస్.సి.సెల్ అధ్యక్షులు అమల్ దాసు, ఉంగుటూరు సర్పంచ్ వరప్రసాద్, కాకుమాను సత్యనారాయణ, బొబ్బా వాసు, గుత్తా అనిల్, రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ లో పాల్గొన్న ఏం.ఎల్.ఏ.యార్లగడ్డ వెంకట్రావు



**గన్నవరం,మార్చి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గంలోని గొపవానిపాలెం గ్రామంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు నందమూరి కుటుంబ సభ్యులు నందమూరి రామకృష్ణ , నందమూరి సుహాసిని ముఖ్య అతిథులుగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ, కృష్ణా జిల్లా టీడీపీ అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ ఇతర ప్రముఖులతో కలిసి ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 303 సినిమాల్లో కథానాయకుడిగా రాణించిన ఎన్టీఆర్, రాజకీయాల్లో రాణించి మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారని అన్నారు. పరిపాలనను ప్రజలకు చేరువ చేసేందుకు మండల వ్యవస్థను ప్రవేశపెట్టారని ఆయన గుర్తుచేశారు. నక్సలైట్లను సైతం దేశభక్తులుగా అభివర్ణించే సాహసం చేసిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. గతంలో ప్రభుత్వం ఆయన పేరు మీద ఉన్న అవార్డులను నిలిపివేసినప్పుడు వాటిని కొనసాగించేందుకు తాను 10,000 డాలర్ల విరాళం అందించినట్లు యార్లగడ్డ గుర్తు చేశారు. తెలంగాణ తరహాలోనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా త్వరలోనే నంది మరియు ఎన్టీఆర్ అవార్డులను పునరుద్ధరిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గొపవానిపాలెం గ్రామం గ్రామానికి యార్లగడ్డ కుటుంబానికి ఉన్న సుదీర్ఘ అనుబంధాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తుచేసుకున్నారు.

## జనగణన ఫేజ్-1 కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ డీకే బాలాజి**



**మచిలీపట్నం మార్చి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భారతదేశ జనగణన ఫేజ్-1 కార్యక్రమాన్ని పకడ్బందీగా, సమన్వయంతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అధికారులను ఆదేశించారు. జనగణన ఫేజ్--1 కార్యక్రమం అమలు నేపథ్యంలో కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో శనివారం జనగణన అధికారులు, పర్యవేక్షక సిబ్బందికి నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జనగణన దేశ అభివృద్ధి ప్రణాళికలకు పునాది వంటిదని పేర్కొన్నారు. జనాభా, గృహాల వివరాలు, సామాజిక-ఆర్థిక పరిస్థితులపై ఖచ్చితమైన సమాచారం సేకరణ ద్వారా ప్రభుత్వ విధానాలు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పన మరింత సమర్థవంతంగా చేయగలమని తెలిపారు. అధికారులు, పర్యవేక్షక సిబ్బంది జనగణన ప్రక్రియలో అత్యంత జాగ్రత్తగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ప్రతి కుటుంబానికి చేరుకుని నిజమైన, ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించడం అత్యంత ముఖ్యమని తెలిపారు.జనగణన ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు, నిర్లక్ష్యం, సమాచారం లోపాలు చోటు చేసుకోకుండా అధికారులు నిర్దేశించిన మార్గదర్శకాలను పూర్తిగా పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. శిక్షణలో తెలియజేసిన అంశాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. జనగణన నిర్వహణలో భాగంగా అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయడం, పర్యవేక్షణను బలోపేతం చేయడం, క్షేత్రస్థాయిలో తలెత్తే సమస్యలను వెంటనే పరిష్కరించడం ద్వారా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో జనగణన కార్యక్రమం సజావుగా, పారదర్శకంగా, ఖచ్చితత్వంతో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే చంద్రశేఖరరావు, ప్రొఫెషనరీ డిప్యూటీ కలెక్టర్ బి నిఖిల శ్రీ, మాస్టర్ ట్రైనర్లు డిటిడబ్ల్యుఓ ఫణి ధూర్జటి, కృష్ణా విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ శ్రావణి, శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డా. శోభా రాజు ఆధ్వర్యంలో అన్నదానం

**- అన్నమ స్వరార్చన కార్యక్రమం**





**శేరిలింగంపల్లి,మార్చి 28 (వార్తాప్రభ):** అన్నమయ్యపురంలో పద్మశ్రీ డా. శోభారాజు ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్నదానం -- అన్నమ స్వరార్చన కార్యక్రమం ఈ శనివారం భక్తి, సంగీత, నృత్య మాధుర్యాలతో ఘనంగా జరిగింది.మధ్యాహ్నం భక్తులకు అన్నదాన ప్రసాదం వితరణ చేయగా, సాయంత్రం శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, అన్నమ గాయత్రి (గురు స్తుతి)తో కార్యక్రమం ప్రారంభమైంది.తదుపరి కూచిపూడి నృత్యార్చనలో అవరు రాజీ మరియు వారి శిష్యులు సంయుక్తంగా "మూషిక వాహన, శ్రీ రాఘవం, తంబూరి మీటెదవా, తరంగం, చూడరందమ్మ, వినాయక కౌత్వం" వంటి నృత్యాంశాలను భావాభినయంతో ప్రదర్శించి భక్తులను ఆకట్టుకున్నారు.

అనంతరం గురువు ఓలేటి సృజన స్వామి వారికి అన్నమయ్య స్వరార్చన సమర్పించారు. "ఎక్కడి మానుష జన్మం, ఆరగించి కూర్చున్నాడల్ల వాడే, అమ్మమ్మ రావమ్మ, పేరంటాండ్లు పాడరే, విన్నపాలు,ఆదిమూలమే మాకు,తెలిసితే మోక్షము" వంటి సంకీర్తనలను శ్రుతి--లయ సమన్వయంతో ఆలపించి భక్తులను మంత్రముగ్ధులను చేశారు.స్వరార్చనకు కీబోర్డుపై ఒగిరాల గురుప్రసాద్, తబలపై ఒగిరాల సైనా నారాయణ వాయిద్య సహకారం అందించి గానానికి మాధుర్యం చేకూర్చారు.ఈ సందర్భంగా పద్మశ్రీ డా. శోభారాజు ఒక అన్నమయ్య సంకీర్తనకు భావార్థాన్ని వివరించి గాన--నృత్య ప్రదర్శనలను అభినందించారు. గురువులు శిష్యులను సాహిత్య భావం, లయ, అభినయ సమన్వయంతో తీర్చిదిద్దుతున్న తీరు ప్రశంసనీయం అని పేర్కొన్నారు.అనంతరం అన్నమాచార్య భావనా వాహిని సంస్థ వ్యవస్థాపకురాలు డా.శోభారాజు, మేనేజింగ్ ట్రస్టీ డా. నందకుమార్ పాల్గొన్న కళాకారులందరికీ శ్రీ స్వర సిద్ధి వేంకటేశ్వర స్వామి వారి జ్ఞాపికలను అందించి సత్కరించారు.ముగింపులో శ్రీ స్వర సిద్ధి వేంకటేశ్వర స్వామి వారికి మంగళహారతి సమర్పించి, భక్తులకు ప్రసాద వితరణతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## తాయిచి మార్షల్ ఆర్ట్స్ ద్వారా శారీరక మానసిక దృఢత్వం

**తాయిచి ఇండియన్ గ్రాండ్ మాస్టర్ జి. ప్రకాష్ రావు**





**విజయవాడ పశ్చిమ మార్చి 28: (వార్తా ప్రభ ప్రతినిధి)** తాయిచి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం ద్వారా శారీరకంగా మానసికంగా దృఢంగా తయారవుతారని తాయిచి ఇండియన్ గ్రాండ్ మాస్టర్ జి. ప్రకాష్ రావు చెప్పారు. శనివారం సాయంత్రం విజయవాడ పాల ఫ్యాక్టరీ వద్ద ఉన్న వీకన్వెన్షన్ ప్రాంగణంలో తాయిచి మార్షల్ ఆర్ట్స్ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రాండ్ మాస్టర్ ప్రకాష్ రావు మాట్లాడుతూ తాయిచి విద్య నేర్చుకోవడం వలన శారీరక దృఢత్వంతో పాటు అన్ని అంశాలపై సమగ్ర అవగాహన కల్పించుకునేలాగా మానసిక ధైర్యం పెరుగుతుందని వివరించారు. తాయిచి విద్యను విద్యార్థులు, పెద్దవారు అందరూ నేర్చుకోవచ్చుని ఆయన చెప్పారు. అసిస్టెంట్ గ్రాండ్ మాస్టర్ సిజో డి. శ్రీనివాస్, ఫౌండర్ ఆఫ్ వైఎంకే అకాడమీ సిఫు జి రూఫస్ పాల్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ, డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లచ్చిరెడ్డి ఆయన సతీమణి లతా రెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. అలాగే వివిధ విద్యాసంస్థలకు చెందిన పలువురు ప్రముఖులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ స్కూళ్లకు చెందిన పలువురు విద్యార్థిని విద్యార్థులు తాయిచి మార్షల్ ఆర్ట్స్ లో తమ ప్రావిణ్యాన్ని ప్రదర్శించారు.

## ఫుట్ పాత్ ఆక్రమణలపై చర్యలు



**కాకినాడ, మార్చి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నగరంలో కాలిబాటలు ఆక్రమించి ట్రాఫిక్ కు అంతరాయము కలిగిస్తు, వ్యాపారం చేస్తున్న షాపింగ్ మాల్ యజమానుల పైన, దుకాణాల పైన డిపార్ట్మెంట్ అధికారులతో ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించారు. శనివారం ఉదయం పెద్ద మార్కెట్, జ్యోతుల మార్కెట్, మెయిన్ రోడ్డులో ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్న వస్తువులను తొలగించారు. రోడ్డును ఆక్రమించి వ్యాపారం చేస్తున్న, షాప్ యజమానులకు, వీధి వ్యాపారులకునోటీసులు అందజేశారు.ఈ స్పెషల్ డ్రైవ్ లో ట్రాఫిక్ 1 ఇన్స్పెక్టర్ ఎన్. రమేష్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ నాగ దుర్గారావు, ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్, మున్సిపల్ అధికారులు టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం





**అనుమసముద్రంపేట మార్చి 28 (వార్తాప్రభ)** నెల్లూరు జిల్లా ఏఎస్పేట మండలంలోని అన్ని గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలను మండల ప్రజలు అత్యంత వైభవంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని శ్రీ కోదండ రామస్వామి ఆలయాలను ప్రత్యేకంగా విద్యుత్ దీపాలతో అలంకరించారు.అనుమసముద్రం గ్రామంలోని శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని పూజారి శివయ్య అత్యంత వైభవంగా నిర్వహించారు.ఉభయకర్తలగా మాజీ రీకో చైర్మన్ పందిళ్ళపల్లి సుబ్బారెడ్డి జడ్పిటిసి సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ దంపతులు వ్యవహరించారు ఈ మేరకు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు వడపప్పు పానకం అందజేశారు. అలాగే అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.అలాగే పేటలోని శ్రీ కృష్ణ మందిరంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు.

# డంపింగ్ యార్డ్ దుర్వాసనకు ప్రజలు బలి కావడమేనా?

- కార్మిక నగర్ వ్యవస్థాపకులు కన్నయ్య రాజుది సహజ మరణం కాదు.
- డంపింగ్ యార్డ్ నుంచి వచ్చే దుర్వాసన వల్లన్స్ దెబ్బతిని ఊపిరాడక అకాల మరణం చెందాడని స్థానిక ప్రజల ఆవేదన..

**జవహర్ నగర్, మార్చి 28:(వార్తా ప్రభ)**జవహర్ నగర్ జీ హెచ్ యంసి పరిధి లోని కార్మిక నగర్ వ్యవస్థాపకులు వ్యవస్థాపకులు కన్నయ్య రాజు మృతి సహజ మరణం కాదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కన్నయ్య రాజును చివరి చూపు చూడడానికి వందలాదిమంది ప్రజలు స్థానిక బస్తీవాసులు,జవహర్ నగర్ లీడర్లు,బంధువులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు కార్మికులు,కర్షకులు స్నేహితులు జర్నలిస్టులు పెద్దఎత్తున ఈ అంతిమయాత్రలో విషాదంలో మునిగి కంటతడి పెట్టుకున్నరూ.ఆయన మరణం సహజ మరణం కాదని,డంపింగ్ యార్డ్ బస్తీలకు అనుకొని ఉండడం వలన ఇక్కడ జీవిస్తున్న పీడిత వర్గాల పేద ప్రజలకు సోకే భయానక రోగాలు వాయు,నీరు,భూమి మలినాలు గర్భిణీ స్త్రీలు,చిన్నారులు వంటి వారు అధిక ప్రమాదంలో ఉన్నారు.చెత్త నుండి వచ్చే హానికరమైన వాయువులు (హైడ్రోజన్ సల్ఫయిడ్ మీథేన్) శ్వాస కోసం ఇన్ఫెక్షన్స్,దగ్గు ఆస్తమా,క్యాన్సర్ చెత్త నుండి నీటిలో కలిసే హానికరమైన రసాయనాల వలన థైరాయిడ్,టైఫాయిడ్ విరోచనాలు,వైరల్ ఇన్ఫెక్షన్స్ దీర్ఘకాలిక శ్వాస ప్రభావాల వల్ల చుట్టూ ఉన్న బస్తీలలో ఎంతో మంది ప్రజలు మరణించారు.అందులో భాగంగానే డంపింగ్ యార్డ్ నుండి వస్తున్న దుర్వాసనను కన్నయ్య రాజు పీల్చలేక ఊపిరితిత్తులు దెబ్బతినడంతో కొన్ని రోజులుగా హాస్పిటల్ మందులు వాడినప్పటికీ కూడా ఊపిరాడక మరణించడం జరిగిందని,బస్తీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ అంతిమయాత్ర దప్పు చప్పుళ్లతో ఆటపాటలతో పెద్ద ఎత్తున ర్యాలీతో అంబేద్కర్ నగర్ స్మశాన వాటికకు చేరుకొని కన్నయ్య రాజు సహచరులు చివరి వీడ్కోలు తెలిపారు.





# పోషక విలువలతో కూడిన నాణ్యమైన ఆహారం ప్రతి ఒక్కరు తీసుకోవాలి

- ఆహార విలువలపై అవగాహన సదస్సు.
- గర్భిణీ మహిళలు ఆహారం పై ప్రత్యేక దృష్టి పెట్టాలి.
- ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి







**బాడంగి,మార్చి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గర్భిణీ మహిళలు కచ్చితంగా ఆహార నియమాలు పాటించాలని,తల్లికి,బిడ్డకు ఆరోగ్యంగా ఉండాలంటే నాణ్యమైన ఆహారం తీసుకునేందుకు శ్రద్ధ వహించాలని లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి పేర్కొన్నారు.విజయనగరం జిల్లా, బాడంగి గ్రామంలో శనివారం లీ ఫార్మా మరియు లీ హెల్త్ డొమైన్, దీక్షా మహిళా వెల్ఫేర్ సొసైటీ మరియు మండలి సహకారంతో గర్భిణీ స్త్రీలు మరియు బాలింతలకు పోషకాహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు.కార్యక్రమ ముఖ్యాంశాలుగా మహిళలు అవగాహన గర్భధారణ సమయంలో మరియు పాలిచ్చే తల్లులకు ఐరన్ (ఇనుము) మరియు కాల్షియం ప్రాముఖ్యత గురించి నిపుణులు వివరించారు.కిట్ల పంపిణీ: కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ సదస్సుకు మొత్తం 250 మంది మహిళలు హాజరయ్యారు.ముఖ్య అతిథిగా లీ ఫార్మా డైరెక్టర్ లీలా రాణి హాజరైయ్యారు అమె మాట్లాడుతూ మహిళలు,గర్భిణీలు ఆహారం విషయంలో బాధ్యతతో ఉండాలని,నాణ్యమైన ప్రోటీన్లతో కూడిన పదార్థాలు తీసుకోవాలని సూచించారు. సందర్భంగా క్యాంప్ కోఆర్డినేటర్లు సరోజిని మరియు జయలక్ష్మి , న్యూట్రిషనిస్టులు మాధురి మరియు క్రాంతి, జి.ఎన్.ఎం భాగ్యలత, లీ బృందం సభ్యులు పాల్గొన్నారు.అలాగే దీక్షా మహిళా వెల్ఫేర్ సొసైటీ ఒ మండలి సీఈఓ శాంతి , మాజీ ఎమ్మెల్యే బుడా చైర్మన్ లక్ష్మి నాయుడు , ఐ.సి.డి.ఎస్ పీడీ బాలమణి , సీడీపీఓ వరలక్ష్మి మరియు అంగన్వాడీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తెలుగు జాతికి ప్రాతఃస్మరణీయుడు మెకంజీ.

**కలకత్తాలో కల్నల్ కోలిన్ మెకంజీ సమాధిని సందర్శించిన అవనిగడ్డ ఎమ్మెల్యే డాక్టర్ మండలి బుద్ధప్రసాద్**



**అవనిగడ్డ: మార్చి 28(వార్తాప్రభ ప్రతినిధి)**తెలుగు జాతి చరిత్రకు పునాది వేసిన మహనీయుడు కల్నల్ కోలిన్ మెకంజీ అని అవనిగడ్డ ఎమ్మెల్యే డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ అన్నారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కలకత్తా పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ అక్కడి సౌత్ ఫార్క్ స్ట్రీట్ సెమిట్రీలో ప్రముఖ ఆంగ్లేయ అధికారి, భారతదేశపు మొదటి సర్వేయర్ జనరల్, తెలుగు జాతి చరిత్ర, పురావస్తు పరిశోధనలకు నాంది పలికిన కల్నల్ కోలిన్ మెకంజీ సమాధిని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. మొదటిసారిగా కైఫియతుల ద్వారా తెలుగు చరిత్ర పరిశోధనకు మెకంజీ శ్రీకారం చుట్టారని తెలిపారు. 1797వ సంవత్సరంలో అమరావతి బౌద్ధ స్థూపాన్ని సందర్శించి, ఆ స్థూప విశిష్టత ప్రపంచానికి మెకంజీ చాటిచెప్పటమే కాకుండా, రాజా వాసిరెడ్డి వేంకటాద్రి నాయుడుతో చర్చించి అమరావతి బౌద్ధ స్థూప పరిరక్షణకు పాటుపడ్డారని బుద్ధప్రసాద్ వివరించారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ అమరావతిని రాష్ట్ర శాశ్వత రాజధానిగా తీర్మానం చేస్తున్న శుభ తరుణంలో అమరావతి రాజధానికి అధికారిక చిహ్నమైన అమరావతి బౌద్ధ స్థూప చరిత్రను వెలుగులోకి తెచ్చిన మహనీయుడు కోలిన్ మెకంజీ సమాధిని సందర్శించాలనే తన చిరకాల వాంఛ నెరవేర్చిన కలకత్తా ఆంధ్ర సంఘ అధ్యక్షులు వేల్పూరి శ్రీనివాస్, కలకత్తా ఆంధ్రా ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు మెహెర్ లకు ధన్యవాదములు తెలిపారు. తెలుగు జాతి మరువకూడని ముగ్గురు మహనీయులు ఛార్లెస్ సీపీ బ్రౌన్, సర్ ఆర్థర్ కాటన్, కల్నల్ కోలిన్ మెకంజీ అని తెలిపారు. తెలుగు భాషా ఉద్ధారకుడు సీపీ బ్రౌన్ సమాధిని లండన్ నగరంలో, బ్యారేజీల నిర్మాణంతో కృష్ణా, గోదావరి డెల్టాలను సస్యశ్యామలం చేసిన కాటన్ దొర సమాధిని డార్కింగ్ నగరంలో గతంలో సందర్శించినట్లు తెలిపారు. తెలుగు వారు ఎప్పుడూ కూడా తెలుగు జాతికి సేవ చేసిన మహనీయులను, తెలుగు భాషను, సంస్కృతిని ఉద్ధరించిన మహనీయులను మరువకూడదని బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. 1797లో అమరావతి పట్టణం దర్శించిన కోలిన్ మెకంజీ అచటి భవనాలను, నగర నిర్మాణాన్ని ఆసియాటిక్ జర్నల్ పత్రికలో పలు విధములుగా పొగిడారని తెలిపారు. దీపాలదిన్నెగా పిలువబడిన పెద్ద దిబ్బను త్రవ్వి 1797లో మహాస్థూపాన్ని వెలుగులోకి తెచ్చిన వ్యక్తి కల్నల్ కోలిన్ మెకంజీ అని తెలిపారు. తద్వారా అమరావతి చరిత్ర అంతర్జాతీయం ప్రసిద్ధి చెందినట్లు తెలిపారు. 1754లో స్కాట్ లాండులో జన్మించిన మెకంజీ 1821వ సంవత్సరంలో కలకత్తాలో మరణించినట్లు తెలిపారు. 1810 వ సంవత్సరంలో మద్రాసు సర్వేయర్ జనరల్ గా నియమితులైన మెకంజీ తన విధి నిర్వహణ కాలంలో సుమారు 1560 తాళ పత్ర గ్రంథాలను సేకరించారని తెలిపారు. ఇంకా పురాతన నాణేలు, పురాతన వస్తువులు సేకరించారని బుద్ధప్రసాద్ చెప్పారు. మెకంజీ చరిత్రకు సంబంధిన వస్తువులను అనేకం సేకరించారని, ప్రపంచ చరిత్రలో ఇన్ని చారిత్రక వస్తువులను సేకరించిన వారు మరొకరు లేరన్నారు. మెకంజీ మరణానంతరం ఛార్లెస్ సీపీ బ్రౌన్ అన్నింటికి శుద్ధ ప్రతులు రాయించారని తెలిపారు. వాటికే మెకంజీ కైఫీయత్తులుగా పేరు వచ్చిందన్నారు. మెకంజీ కృషితోనే అమరావతిలోని బౌద్ధ స్థూపము వెల్లడయిందన్నారు. 1792లో మెకంజీ స్థానిక జమీందారు, అనాటి అమరావతి పాలకుడైన వెంకటాద్రి నాయుడును కలుసుకొని వివరాలు సేకరించి ప్రచురించారని తెలిపారు. అమరావతికి చెందిన పాలరాతి పలకలను వెంకటాద్రి నాయుడు తన భవన నిర్మాణానికి సున్నం తయారు చేయడానికి ఉపయోగిస్తుంటే అడ్డు పడి వాటి ప్రాధాన్యతను జమీందారుకు వివరించి, ఒప్పించి, ఆపించి, వాటి రక్షణకు పూనుకున్నాడని తెలిపారు. అప్పటి వరకు మిగిలి వున్న పలకలను వాటిపై వున్న శిల్ప కళల ఆధారంగా మొత్తం మహా చైత్య రూపాన్ని మెకంజీ చిత్రించగలిగారని వివరించారు. నాటి మెకంజీ కృషితోనే ఏర్పడిందే ఇప్పుడు మనం చూస్తున్న అమరావతి స్థూప ఆకారమని తెలిపారు. అయితే నాటి పాలరాతి శిలాఫలకాలలో అధిక భాగం భద్రపరచడానికి లండన్ ప్రదర్శన శాలకు తరలించ బడ్డాయని చెప్పారు. మెకంజీ పురావస్తు సామాగ్రిని సేకరించేందుకు బొర్రయ్య అనే ఆతన్ని జీతమిచ్చి నియమించుకొని అనేక వివరాలు సేకరించారని తెలిపారు. మెకంజీ సేకరించిన వస్తువులను, తాళ పత్ర గ్రంథాలను మద్రాసులోని ప్రాచ్యలిఖిత భాండాగారంలో భద్రపరిచారన్నారు. అవి ఈనాటికీ సందర్శకులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆనాడు కల్నల్ కోలిన్ మెకంజీ పూనుకోకపోతే అమరావతి చరిత్ర మనకు దక్కేది కాదన్నారు. అలాగే హంపి శిథిలాలను గుర్తించి విజయనగర వైభవాన్ని వెలికి తీసిన మెకంజీ తెలుగు జాతికి ప్రాతఃస్మరణీయులు అన్నారు.

## తెలుగు భాషా వైభవాన్ని చాటిచెప్పిన మహనీయుడు పుట్టపర్తి నారాయణాచార్యులు - జిల్లా కలెక్టర్



**మచిలీపట్నం మార్చి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలుగు సాహిత్యానికి అపారమైన సేవలందించిన మహాకవి, పండితుడు, బహుభాషా కోవిదుడు పుట్టపర్తి నారాయణాచార్యులు తెలుగు భాషా సాహిత్య జగత్తులో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి పేర్కొన్నారు.శనివారం కవి, సాహిత్యవేత్త పుట్టపర్తి నారాయణాచార్యులు జయంతి సందర్భంగా కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలుగు సాహిత్యాభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, యువత ఆయన సాహిత్య వారసత్వాన్ని అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, కలెక్టరేట్ ఏవో రాధిక, కలెక్టరేట్ ఉద్యోగులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## ఆదూరుపల్లి పాఠశాలను తనిఖీ చేసిన డైట్ లెక్చరర్



**చేజర్ల మార్చి 28 (వార్తాప్రభ)** నెల్లూరు జిల్లా చేజర్ల మండలంలోని ఆదూరుపల్లి జి.సి పాఠశాలను ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్) పల్లిపాడు లెక్చరర్ అరిగెల విజయ్ కుమార్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసారు.స్కూల్ రికార్డ్స్ విద్యార్థుల ప్రతిభ విద్యార్థుల అసెస్మెంట్ బుక్స్ పాఠశాల పరిశుభ్రత మరియు మధ్యాహ్న భోజనం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.పాఠశాల ప్రాధనోపాధ్యాలు జి.సుమతి ఉపాధ్యాయులు ఎం.పుణ్యవతి మరియు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ ఎస్.కే షన్వాజ్ లను అభినందించారు.

## సుజనా చౌదరి కార్యాలయంలో ఎల్వోసీ లు అంద చేత..



**విజయవాడ పశ్చిమ మార్చి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గం కేదారేశ్వరపేట కు చెందిన కాంద్రూ నాగ పద్మావతి కిడ్నీ సమస్యతో బాధ పడుతోంది.. ఆమెకు కిడ్నీ మార్చాల్సి ఉందని అందుకు 11,30,700/- రూపాయలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు.. అదే విధంగా 34 వ డివిజన్ కు చెందిన షేక్ సాహెబా నరాలకు సంబంధించిన వ్యాధితో బాధ పడుతోంది.. ఆమెకు సర్జరీ నిమిత్తం 4,70,000/- రూపాయలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు.. వీరు ఇరువురు ఎమ్మెల్యే సుజనా చౌదరి కార్యాలయాన్ని సంప్రదించారు. వారి వైద్య సహాయం చేయాలంటూ ఎమ్మెల్యే సుజనా చౌదరి సీఎం సహాయ నిధికి లేఖ రాసారు.. వాటికి సంబంధించిన ఎల్వోసీ పత్రాలను బాధితుల కుటుంబ సభ్యులకు శనివారం ఎమ్మెల్యే కార్యాలయంలో అంద చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, ...34 వ డివిజన్ బిజెపి అధ్యక్షుడు రుద్రపాటి వెంకటేష్ , టీడీపీ అధ్యక్షుడు అడ్డూరి కొండలరావు , జనసేన అధ్యక్షులు ఆకుల రవి శంకర్ , టిడిపి తెలుగు యువత నాయకుడు అబ్బూరి నాగ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

## కాపర్ దొంగలకు చెక్ పెట్టిన కృత్తివెన్ను పోలీసులు...



**కృత్తివెన్ను మార్చి 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఓ ఎన్ జీ సీ కాపర్ వైర్లను దొంగతనం చేసే ముఠా గుట్టును కృత్తివెన్ను పోలీసులు రట్టు చేశారు. కృత్తివెన్ను మండలం చెరుకుమిల్లి ఓఎన్జిసి రేగులో కరెంట్ ఎర్త్ వైర్లు దొంగతనం జరిగిందని కంప్లైంట్ అందుకున్న కృత్తివెన్ను ఎస్ఐ పైడి బాబు ఉన్నతాధికారుల పర్యవేక్షణలో నాలుగు బృందాలుగా ఏర్పడి ముద్దాయిలను అరెస్టు చేశారు. ఏ వన్ ముద్దాయిగా ఆరేటి మునీంద్ర గతంలో ఓ ఎన్ జి సి లో స్క్రాప్ షిఫ్ట్ చేసే లారీలో క్లీనర్ గా పనిచేసినట్టు ఆ క్రమంలో ఏ వన్ ముద్దాయి మరో నలుగురు ముద్దాయిలు ఆరేటి హరికృష్ణ మణికంఠ యర్రంశెట్టి సతీష్ ముటూరు శ్రీను కలసి చెరుకుమిల్లి చిన తుమ్మిడి అర్తమూరు మల్లేశ్వరం వీరవాసరం మండపేట పలుచోట్ల కరెంటు దొంగతనం చేసి కాపర్ ను వేరు చేసి దాన్ని తూర్పు తాళ్ళకు చెందిన పులపర్తి నాగరాజుకు అమ్ముతున్నట్లుగా దర్యాప్తులో వెల్లడైందని ఎస్సై పైడి బాబు తెలియజేశారు. ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు......

# చదలవాడ ఉమేష్ చంద్ర ఐపీఎస్

● మృతి అందరిదీ స్మృతి కొందరిదే ● తెనాలిలో నేడు 60వ జయంతి కార్యక్రమం

● వెబ్ సైట్, యాప్, పుస్తకావిష్కరణలు ● నక్సలైట్ల చేతిలో వీరమరణం పొందిన ఐపీఎస్ అధికారి



**తెనాలి,మార్చి 28 (వార్తాప్రభ) :** మాజీ ఐపీఎస్ అధికారి చదలవాడ ఉమేష్ చంద్ర 60వ జయంతి కార్యక్రమం ఆదివారం తెనాలిలో నిర్వహించ నున్నారు. సాయంత్రం 7 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో రాష్ట్రం నలుమూలల నుంచి నేతలు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, అభిమానులు పాల్గొననున్నారు. కార్యక్రమంలో భాగంగా ఉమేష్ చంద్ర గురించి ప్రముఖులు రాసిన వ్యాసాల సంపుటితో రూపొందించిన పుస్తకాన్ని ఆవిష్కరించ నున్నారు. ఆయన జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన వెబ్ సైట్, యువత, విద్యార్థులకు ఉపకరించేలా ఉమేష్ చంద్ర ట్రస్ట్ నుండి ప్రత్యేక యాప్ అందుబాటు లోకి తీసుకు రానున్నారు. జయంతి కార్యక్రమంలో భాగంగా ముందుగా తెనాలి పోలీస్ బొమ్మ సెంటర్‌లో ఉన్న ఉమేష్ చంద్ర విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తారు. అనంతరం హోటల్ గౌతమ్ గ్రాండ్‌లో సమావేశం నిర్వహించనున్నారు. ఉమేష్ చంద్ర క్రమశిక్షణతో, నిష్పక్షపాతంగా వ్యవహరించే ధైర్యవంతుడైన పోలీసు అధికారిగా గుర్తింపు పొందారు. ఆంధ్రప్రదేశ్‌లో పలు కీలక స్థానాల్లో పనిచేసి, చట్టం-పరిరక్షణలో కఠిన నిర్ణయాలు తీసుకుంటూ నేరాల నియంత్రణలో తనదైన పాత్ర పోషించారు. నేరస్థులపై రాజీ పడని వైఖరి, కర్తవ్యనిరతితో ఆయన ప్రజల్లోనూ, పోలీసు విభాగంలోనూ మంచి పేరు సంపాదించారు. 1999లో విధుల్లో ఉండగానే హైదరాబాద్ ఎస్ ఆర్ నగర్ సెంటర్ లో నక్సలైట్ల చేతిలో దారుణ హత్యకు గురయ్యారు. ఈ ఘటన రాష్ట్రాన్ని కలచివేసింది. ఆయన సేవలు, త్యాగం ఇప్పటికీ ప్రజల హృదయాల్లో నిలిచిపోయాయి. జయంతి కార్యక్రమానికి ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామకృష్ణ రాజు ముఖ్య అతిథిగా హాజరవుతారు. హోం మంత్రి వంగలపూడి అనిత, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, ఎమ్మెల్యే నక్క ఆనంద బాబు, ఐజీపీ ఏకే రవి కృష్ణ, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఘట్టమనేని శ్రీనివాస్, పశ్చిమ గోదావరి కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ చదలవాడ నాగరాణి తదితరులు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమాన్ని చదలవాడ వేణుగోపాలరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.

ఘోర బస్సు ప్రమాదంలో క్షతగాత్రులకు తక్షణ సహాయం అందించిన....

# సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.సుబ్బారావు కు అభినందన వెల్లువలు





**మార్కాపురం,మార్చి 28 (వార్తాప్రభ) :** రాయవరం గ్రామం వద్ద జరిగినటు వంటి ఘోర బస్సు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన క్షతగాత్రుల పట్ల ఎంతో దయాగుణంతో, ధైర్య సాహసాలతో సేవా కార్యక్రమాలు అందించినటువంటి యాదవ జాతి ముద్దుబిడ్డ, మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ పంధర బోయిన సుబ్బారావు యాదవ్ ను ఆయన కార్యాలయంలో మార్కాపురం జిల్లా అఖిల భారత యాదవ మహా సంఘం శాఖ నాయకులు ఘనంగా సత్కరించి, ధన్యవాదాలు తెలిపారు. ఈ దుస్సంఘటనలో అసువులు బాసిన వారందరికీ తమ సంఘం తరఫున ఘన నివాళులు అర్పిస్తున్నామని, గాయపడి వైద్యశాలలో ఉన్నటువంటి వారందరూ త్వరగా కోలుకోవాలని దేవుని ప్రార్థిస్తున్నామని అఖిల భారత యాదవ మహా సంఘం జిల్లా నాయకులు బుర్రిచెన్న వెంకటేశ్వర్లు యాదవ్ తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి మరణించిన వారి కుటుంబాలకు అండగా నిలుస్తూ మరియు తీవ్ర గాయాల పాలైన కుటుంబాల యొక్క స్థితిగతులు అర్థం చేసుకొని తగు రీతిలో అండగా నిలిచినందుకు మార్కాపురం ఎమ్మెల్యే వారికి, పార్టీ నాయకత్వానికి అదేవిధంగా ఆయా కుటుంబాలకు అండగా నిలిచినటువంటి వైఎస్ఆర్సిపి పార్టీ మార్కాపురం ఇన్చార్జి మరియు ఆ పార్టీ నాయకులకు తమ సంఘం తరఫున అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. ఈ సంఘటనలో పలువురు ఉన్నత ఉద్యోగులు వారి సిబ్బంది, వివిధ శాఖల అధికారులు సామాన్య ప్రజలు వివిధ రాజకీయ పక్షాలకు చెందినటువంటి వారు చేసిన సేవలు కూడా తాము అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. ప్రమాద ఘటనలో తన శాయశక్తుల కృషిచేసి పలువురి మన్ననలు పొందినటువంటి మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు యాదవ్ ను సన్మానించిన వారిలో యువ న్యాయవాది పిన్నిక నాగార్జున ప్రసాద్ మరియు నాయకులు దోర్నాల ఒంటేరు నాగేశ్వరరావు యాదవ్, గిద్దలూరు బండి రాజగోపాల్ యాదవ్, రాజు యాదవ్, గంగుల ఎల్లయ్య యాదవ్ ,మాజీ కౌన్సిలర్ పిన్నిక చక్రపాణి యాదవ్, అల్లంరాజు శ్రీనివాస్ యాదవ్, నాగం వెంకటేష్ యాదవ్, బత్తుల పెద్ద అల్లూరయ్యా యాదవ్, బోరి గొర్ల గాలయ్య యాదవ్, బాల గోవిందు యాదవ్, అజయ్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# రైతుల అభివృద్ధితోనే దేశ సమగ్రాభివృద్ధి

● పాడి రైతుల అభివృద్ధికి విజ్ఞాన యాత్ర ● రామచంద్రపురంలో బస్సుకు జెండా ఊపి ప్రారంభించిన కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్







**రామచంద్రపురం,మార్చి 28 (వార్తాప్రభ) :** పాడి రైతుల అభివృద్ధి, ఆధునిక పద్ధతులపై అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న పాడి రైతుల విజ్ఞాన యాత్ర బస్సును రామచంద్రపురంలో శనివారం ఘనంగా ప్రారంభించారు. కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, ఆత్మ ఏడి బి నాగ కుమార్, పశుసంవర్ధక శాఖ ఏడి ఓ రామకృష్ణులు జెండా ఊపి బస్సును ప్రారంభించారు. ఈ విజ్ఞాన యాత్ర ద్వారా రైతులకు ఆధునిక పాడి పశు సంరక్షణ, పాల ఉత్పత్తి పెంపు పద్ధతులపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా వెంకట రామన్నగూడెం పశు రీసెర్చ్ సెంటర్‌లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి రైతులను సాంకేతికంగా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా ఈ విజ్ఞాన యాత్రను నిర్వహించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ రైతులు అభివృద్ధి చెందితేనే దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని, పాడి రైతుల విజ్ఞాన యాత్ర ద్వారా పాల ఉత్పత్తి పెంపు, పశు సంరక్షణలో నూతన పద్ధతులపై రైతులకు స్పష్టమైన అవగాహన ఏర్పడుతుందని అన్నారు. పాడి- పశుసంరక్షణకు కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, దేశానికి అన్నం పెట్టే రైతులు ఆర్థికంగా బలపడితేనే దేశం సమృద్ధిగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఏఎంసీ చైర్మన్ ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గం నుంచి మొత్తం 41 మంది రైతులను ఈ విజ్ఞాన యాత్రకు పంపుతున్నట్లు తెలిపారు. గంగవరం మండలం నుంచి 20 మంది, రామచంద్రపురం మండలం నుంచి 21 మంది రైతులు పశు వైద్యాధికారులతో కలిసి విజ్ఞన యాత్రకు వెళ్లారన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పాడి పరిశ్రమలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కె గంగవరం మండల పశు వైద్యాధికారిని భావన జ్యోతి, పేకేరు పశు వైద్యాధికారి సురేష్ బాబు, వెల్ల పశు వైద్యాధికారి అనిల్ విల్సన్, సిబ్బంది, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవల్లి శివ, ఉపాధ్యక్షులు చందమామ వాసు, ఏఎంసీ డైరెక్టర్ నారపురెడ్డి బలరాం, క్లస్టర్ ఇంచార్జ్ కంచుమర్తి బాబురావు, దంగేటి గౌరీ శంకర్, మేడిశెట్టి సూర్య నారాయణ, పలువురు కూటమి పార్టీ నాయకులు పాల్గొని రైతుల ఆదాయాన్ని పెంచడం, పాడి రంగాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ విజ్ఞాన యాత్ర ఒక కీలక అడుగు అని నాయకులు అభిప్రాయపడ్డారు.

# ప్రజల కష్టాలను గుర్తిస్తాం.. సమస్యల పరిష్కారమే మా ధ్యేయం

● రూ. 40 లక్షల నిధులతో ఆత్మూరు డ్రైన్.. పూడిక తీత పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే రాము





**గుడివాడ,మార్చి 28 (వార్తాప్రభ) :** ప్రజల విశ్వాసానికి కూటమి పాలన నిదర్శనం అని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. నందివాడ మండలం లోని అత్మూరు యూటీ మీడియం డ్రైన్ లో పూడిక తీత పనులు ప్రారంభమయ్యాయి. రూ.40 లక్షల నిధులతో చేపట్టిన పనులను పెద లింగాల గ్రామం వద్ద ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. డ్రైన్ లో పూడిక తీయకపోవడం వల్ల వరదలు వచ్చినప్పుడు జరుగుతున్న నష్టాన్ని ప్రజల ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.. నేడు డ్రైన్ లో పూడికతీత పనుల వల్ల నందివాడ మండలం లోని అత్యధిక గ్రామాల్లో వరద ముంపు తగ్గుతుందన్నారు. తుఫాన్లు వచ్చిన, వరదలు వచ్చిన గ్రామాలు సురక్షితంగా ఉంటాయని, ప్రజలతో పాటు ఆక్వా రైతులకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. గత పాలకులు నిర్లక్ష్యం కారణంగా కూటమి వచ్చేనాటికి కాలువలు, డ్రైన్లు అధ్వాన్న స్థితిలో ఉన్నాయన్నారు. వారి ధన దాహానికి రైతులు, ప్రజలు ఎంతో నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమిపాలనలో నియోజకవర్గంలోని మేజర్ డ్రైన్లు, పంట కాలవల్లో సమస్యలు పరిష్కరించి అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, టిడిపి నాయకులు ఏసుపాదం, కమలయ్య, సాల్మన్ రాజ్, సింగవరపు ప్రభాకర్, మద్దలి ఇస్సాకు, ఉమామహేశ్వరరావు, నరేష్, రాంబాబు, సతీష్, రమణ, గ్రామ నాయకులు తాతినేని మురళి, కలపాల వీరభద్రరావు, ఖడ్గ రామారావు, గండికోట నరసింహారావు, దిలీప్, రాంబాబు, కుంటం రాజు, అధికారులు ఈఈ డ్రైనేజ్ కిరణ్ బాబు, డిఈ డ్రైనేజ్ నాగేంద్రబాబు, ఏఈ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతే ఆరోగ్య ప్రదాయిని - శాసనసభ్యులు బడేటి చంటి




**ఏలూరు,మార్చి 28 (వార్తాప్రభ) :** స్వచ్ఛతే ఆరోగ్య ప్రదాయినీ అని, పరిసరాల పరిశుభ్రత అనేది నిరంతర ప్రక్రియ అని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ఇందుకు ప్రతీఒక్కరూ తమవంతుగా సహకారం అందించాలని ఆయన సూచించారు. ఏ కార్యక్రమం అయినా బాధ్యతాయుతంగా నిర్వర్తిస్తేనే అనుకున్న ఫలితాలు సాధించగలుగుతామని స్పష్టం చేశారు. కొత్త ఆర్థిక సంవత్సరంలో 10 కోట్ల రూపాయల ప్రత్యేక గ్రాంట్ తో నగరంలోని పలు రహదారులను అభివృద్ధి చేయనున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. ఏలూరు 21వ డివిజన్ శాంతినగర్ 13వ రోడ్డు వినాయకుని గుడి వద్ద శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏలూరు ఎమ్మెల్యే, జిల్లా టిడిపి అధ్యక్షులు బడేటి చంటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సభకు హాజరైనవారందరితో కార్పొరేషన్ కమిషనర్ భానుప్రతాప్ స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ఎవరికి వారు తమ ఇంటిని ఏ విధంగా శుభ్రంగా ఉంచుకుంటారో,,, అదేవిధంగా పరిసరాలను కూడా ఉంచాలన్న స్ఫూర్తితో ముందడుగు వేస్తే స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర సాధ్యపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని మొక్కుబడిగా నిర్వహిస్తే ప్రయోజనం ఉండదని, ప్రతి ఒక్కరూ ప్రత్యేక దృష్టి పెట్టి స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. 21 డివిజన్ లో మూడవ రోడ్డు వెయ్యాలని స్థానిక ప్రజలు ఎప్పటినుంచో కోరుతున్నారని, 15వ ఆర్థిక సంఘం నిధులతో ఈ రోడ్డును చేపడుతున్నట్లు ప్రజల హర్షధ్వానాల మధ్య ఆయన ప్రకటించారు. అలాగే ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో జరిగిన జిల్లా సమీక్షా సమావేశంలో రోడ్ల పరిస్థితిని ఆయన దృష్టికి తీసుకువెళ్లి ప్రత్యేకంగా 10 కోట్ల రూపాయలు స్పెషల్ ఫండ్ గా ఇవ్వాలని కోరిన వెంటనే ఆయన మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. కొత్త ఏడాది ఈ నిధులతో పనులు చేపట్టి మరిన్ని రోడ్లను అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా ఎక్కువ కాలం మన్నే సీసీ రోడ్లకు ఏలూరు నగరంలో ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. అలాగే నగరంలోని డ్రైన్ లను అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వ నిధులతో చర్యలు తీసుకుంటున్నామని, వచ్చే డిసెంబర్ నాటికి ఈ పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేస్తామని ఎమ్మెల్యే బడేటి చంటి తెలిపారు. అనంతరం పారిశుద్ధ్య నిర్వహణలో అంకితభావంతో విధులు నిర్వర్తించిన ముగ్గురు పారిశుద్ధ్య కార్మికులకు ఎమ్మెల్యే బడేటి చంటి తన సొంత నిధులతో సమకూర్చిన బహుమతులను అందజేశారు. తొలుత డివిజన్ పరిధిలో ఎమ్మెల్యే బడేటి చంటి మొక్కలు నాటారు. అనంతరం వినాయకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, డిప్యూటీ మేయర్ కర్రీ శ్రీనివాసరావు,కో ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, కార్పొరేటర్ అన్నపనేని రవికుమార్, క్లస్టర్ ఇంచార్జ్ ఆర్ఎన్ఆర్ నాగేశ్వరరావు, క్లస్టర్ కో ఇంచార్జ్ ఆర్ఎన్ఆర్ రాజేశ్వరరావు, డివిజన్ ఇంచార్జిలు కొండే రాణి నిర్మల కుమారి, అట్లూరి రామకృష్ణ, డివిజన్ కో ఇన్చార్జిలు మద్దు ప్రసాద్, కేతినిడి కిషోర్, బిఎస్ఎన్ఎల్ అడ్వైజరీ బోర్డ్ డైరెక్టర్ లంకపల్లి మాణిక్యాలరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు పూజారి నిరంజన్, ముళ్ళపూడి అశోక్, వేల్పుల అరుణ,సతీష్, చందు, బిజెపి నాయకులు నడపన భాస్కరరావు మరియు వివిధ హోదాలలో ఉన్న కూటమి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# ఆయుర్వేద ఆసుపత్రి పక్కనే మెడికల్ కాలేజీ నిర్మాణం జరగాలి

● కళాశాల ను పిఠాపురం తరలింపు ఆపాలి ● ఎస్వీఎస్ ఎన్ కళ్యాణ మండపం మరో ప్రాంతం లో ఏర్పాటు చేయాలి ● సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు ● జిల్లా కలెక్టర్ ను కలిసిన సీపీఐ జిల్లా బృందం ● ఆసుపత్రి ను పరిశీలించిన సీపీఐ నాయకత్వం



**కాకినాడ,మార్చి 28 (వార్తాప్రభ) :** కాకినాడ నుండి పిఠాపురానికి ఆయుర్వేద కళాశాల తరలింపుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయుర్వేద ఆసుపత్రి పక్కనే మెడికల్ కళాశాల నిర్మాణశీ జరగాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు డిమాండ్ చేశారు శనివారం మధ్యాహ్నం స్థానిక జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ గారికి సీపీఐ జిల్లా సమితి బృందం వినతి పత్రం అందజేసింది అంతకుముందు గర్ల్స్ పాలిటెక్నిక్కె ప్రాంగణంలో ఉన్న ఆసుపత్రి ను పరిశీలించారు అనంతరం మీడియా తో మధు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో అల్లోపతి వైద్యం కన్నా ఆయుర్వేద వైద్యానికే ఆధరణ ఎక్కువగా ఉంటుందిని ఆయుర్వేద హాస్పటల్ ఎంత దూరంలో ఉన్న రోగులు పరుగులు తీస్తున్నారని అలాంటిది మన కాకినాడ జిల్లా కాకినాడ చీడీల పొర, గర్ల్స్ పాలిటెక్నిక్ ప్రాంగణానికి చేర్చిన స్థలంలో సుమారు 15 కోట్లతో 50 పడకల చక్కటి ఆయుర్వేద ఆసుపత్రి నిర్మాణం కూడా పూర్తై ఏడాది దాటినా ప్రారంభోత్సవానికి నోచుకోవడం లేదని మధు అవేదన వ్యక్తంచేశారు విద్యా సంస్థలకు నిలయం అయిన కాకినాడ ప్రాంతంలో ఆయుర్వేద హాస్పటల్, కళాశాల తీసుకురావలన్న ఉద్దేశంతో ప్రజల కోరికకు కేంద్ర ప్రభుత్వం ఎట్టకేలకు పర్మిషన్ ఇచ్చిందిని నేషనల్ ఆయూష్ ఆధ్వర్యంలో 45 కోట్లతో కళాశాలకు పర్మిషన్ కూడా వచ్చిందిని ఆయన అన్నారు కాకినాడ చీడీల పొర, బిపిటి కాలజీ ప్రాంగణానికి చేర్చిన కొన్ని ఎకరాలలో ఈ నిర్మాణం పూర్తయ్యి ఏడాడి దాటేస్తుంది అయినా ఈ హాస్పటల్ ఇప్పటి వరకు ప్రారంభానికి నోచుకోకపోవడానికి కారణం కొందరి భూ బడాబాబుల కన్ను ఆసుపత్రి చుట్టూ ఉన్న స్థలంపై పడిందిని పిఠాపురం మహారాజు విద్యా సంస్థలకు దానం చేసిన ఈ స్థలం కబ్జా చేయాలనే ఉద్దేశ్యంతో పావులు కదిపి ఆసుపత్రి నిర్మాణం పూర్తయినప్పటికి ప్రారంభం కాకుండా అడ్డుపుల్ల వేస్తున్నారని మధు ఆరోపించారు దీనికి కారణం ఈ ఆసుపత్రి పూర్తయిన తర్వాత ఇక్కడ 5 ఎకరాలలో ఆయుర్వేద వైద్య కళాశాల నిర్మాణానికి కూడా పర్మిషన్ వచ్చిందిని అయితే కొందరు రాజకీయ బడాబాబులు అధికారులు ఎవరికి తెలియకుండా పైరవీలు చేసి వారి వ్యాపారం పెంచుకునే నిమిత్తం ఎస్ వివిఎస్ కన్స్ట్రక్షన్స్ వారికి డెవలెప్మెంట్ ఆఫ్ కన్వెన్షన్ సెంటర్ మరియు తాజ్ బ్రాండ్ ఫైవ్ స్టార్ హోటల్ నిర్మించుకోవడడానికి టూరిజం డెవలెప్మెంట్ పేరుతో వారికి అనుకూలంగా ఉన్న కూటమి ప్రభుత్వం ద్వారా జిఓ ఎంఎస్ నెంబర్ 17 పేరుతో. 16-03-2026 3.5 ఎకరాలు స్థలానికి లీజుకి పర్మిషన్ కూడా తెచ్చుకోవడం జరిగిందిని దీనిని ప్రజాస్వామిక వాదులు ఖండించాలని మధు కోరారు ఈ ఫైవ్ స్టార్ హోటల్ కోసం నిర్మాణం పూర్తయిన ఆయుర్వేద హాస్పటల్ కూడా వృద్ధాగా పోయే పరిస్థితి ఉందని ఈ హాస్పటల్ వాడుకలోకి రాకపోవడం వల్ల పాడైపోయే పరిస్థితి నెలకొందిని పిఠాపురంలో ఆయుర్వేద కాలేజీ రాబోతుందని ఒక కుట్రతో ప్రకటనలు కూడా చేస్తున్నారని మధు అన్నారు రూల్ ప్రకారం హాస్పటల్ ఎక్కడ ఉంటుందో అక్కడే వైద్య కళాశాల కూడా ఉండాలని కాకినాడలో ప్రభుత్వ ఆసుపత్రి పక్కనే రంగారాయ మెడికల్ కాలేజీ వుందని కాకినాడలో కలెక్టర్ కార్యాలయం కలెక్టర్ గారు నివాసం సామర్లకోట లో వుంటే ఎలా వుంటుందో కూటమి నాయకులు అధికారులు ఆలోచించాలని మధు కోరారు చుట్టు పక్కల మహిళా కళాశాల, మహిళ హాస్టల్, విద్యా సంస్థలు, గృహ నిర్మాణాలు ఉన్న చోటో సామాన్యుడికి ఉపయోగం లేని హోటల్సు ఎలా పెడతారు. అవేమీ ఆలోచించకుండా రాజకీయనాయకుల స్వార్థానికి వారి వ్యాపారాలకోసం కూటమి ప్రభుత్వం లీజుకి స్థలం కేటాయించిందిని ప్రజల అభివృద్ధికి విద్య ప్రధానమని ఆనాటి మహనీయులు పిఠాపురం మహారాజులు తమ ఆస్తులను విద్యా సంస్థలకు ఇస్తే వారి ఆశయాలకు కూటమి ప్రభుత్వం ఈ నాయకులు తూట్లు పొడుస్తూ ఆస్తులను కబ్జా చేసే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారని మధు విమర్శించారు నిజంగా టూరిజం అభివృద్ధి కోసము అయితే బీచ్ రోడ్ లో, ఏడీబీ రోడ్ లో పెట్టుకోవాలని మధు కోరారు అలా కాకుండా ప్రజల అభిప్రాయాలను పట్టించుకోకుండా ముందుకు వెళితే ఆ స్థలంలో నిరాహార దీక్షలు చేస్తామని మధు తెలిపారు ఇంకా ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కె బోడకొండ, జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, మహిళ సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పద్మ, జిల్లా సహాయ కార్యదర్శి కేత అరుణ సునీల్ కుమార్ మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# ప్రతి గ్రామంలో బెల్ట్ షాపు విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు




**తిరువూరు,మార్చి 28 (వార్తాప్రభ) :** తిరువూరుకూటమి ప్రభుత్వం తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డ తిరువూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్- నల్లగట్ల స్వామిదాస్..రాష్ట్రంలో విచ్చలవిడిగా దొరుకుతున్న బెల్ట్ షాప్స్, గంజాయి, కొకైన్, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాలు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే గంజాయి లేకుండా చేస్తామని, బెల్ట్ దుకాణాల్ని కంట్రోల్ చేస్తామన్నారు.మా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ చెప్తూనే ఉన్నాడు..పల్లె కన్నీరు పెడుతుందని, నిరుద్యోగ యువకులు బాధపడుతున్నారని స్టేటస్ రూపంలో చెప్తున్నారు.ఇప్పుడు బెల్ట్ షాపులపై స్టేటస్ పెట్టారు అయిన మీకు నిమ్మకు నీరెత్తినట్లు ఉంది. బెల్టు దుకాణాలు నిర్వహిస్తే తాటతీస్తాన ంటూ చంద్రబాబు మాట్లాడిన మాటల్ని చూపించారు.అదేవిధంగా ఏడాది క్రితం ఎమ్మెల్యే కొలికపూడి పట్టణంలో నివాసాల గృహాల మధ్య 40 బెల్ట్ దుకాణాలు ఉన్నాయంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.సాక్షాత్తు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ డ్రగ్స్ తీసుకుంటూ పట్టు బడ్డారు..ఈ రాష్ట్రంలో బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్ మత్తులో తూలుతున్నారు..ఇదే ఎమ్మెల్యే పోలీస్ స్టేషన్లో గంజాయి విక్రయిస్తున్నారంటూ మాట్లాడారు..కనీసం మీ ప్రభుత్వానికి సిగ్గుందా అంటూ ప్రశ్నించిన స్వామిదాస్..అభివృద్ధికి సహకరించకుండా ఎంపీ ఎమ్మెల్యేల మధ్య ఘర్షణలు చూస్తూనే ఉన్నాం.మేనిఫెస్టోలో ప్రకటించిన 143 హామీలను తుంగలో తొక్కారు. చంద్రబాబు పాలనలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది..మీ అబద్ధపు హామీలను రాష్ట్ర ప్రజలందరూ గమనించారు, తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగాఉన్నారు. .ప్రశ్నించే వారి మీద, సోషల్ మీడియా పై తప్పుడు కేసులు నమోదుచేస్తూన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఏ విధంగా ఖూనీ చేస్తున్నారో ప్రజలందరూ గమనిస్తున్నారు.ల్యాండ్ మాఫియా, మైనింగ్ మాఫియా,వైన్ మాఫియా రాష్ట్రను దోచుకుంటున్నారు. మిమ్మల్ని విమర్శించే వారిని జైల్లో పెట్టడం కాదుశాంతిభద్రతలను కాపాడాలి..రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు..వైసిపి పాలనలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తే మరో శ్రీలంక అవుతుందని గగ్గోలు చేస్తూ తప్పుడు ప్రచారాలు చేశారు. గడిచిన 20 నెలల కాలంలోనే 3.40లక్షల కోట్లు అప్పులు చేశారు..మరి ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేశారా అంటే అదీ లేదు..రాష్ట్రంలో రైతులకు గిట్టుబాటు ధర లేదు, కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ లేదు.గడచిన 22నెలల కాలంలో 550 మందికి పైగా రైతుల ఆత్మహత్య చేసుకున్నారు. 5కోట్లు డబ్బులిచ్చి సీటు కొనుక్కున్నానంటూ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలపై ఇప్పటివరకు దిక్కులేదు.ప్రజల చేత ఎన్నికైన శాసనసభ్యుడు ఆరోపణ చేస్తే పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం టోటల్ గా విఫలమైంది.. ప్రజలకు రక్షకుడిగా ఉంటానన్న పవన్ కళ్యాణ్ ఎక్కడున్నారు.రాష్ట్రంలో మద్యం, డ్రగ్స్, కొకైన్మత్తుపదార్థాలపై పవన్ కళ్యాణ్ నోరు మెదపరేమి.రైతన్నల ఆక్రందనలు కూటమి ప్రభుత్వం ప్రజాక్షేత్రంలో వదిలిపెట్టేది లేదు.. నల్లగట్ల స్వామిదాస్

# హెడ్ వాటర్ వర్క్స్ పరిశీలన వేసవికాలానికి ముందస్తు చర్యలపై కమిషనర్ ఆదేశాలు



**గుడివాడ,మార్చి 28 (వార్తాప్రభ) :** పురపాలక సంఘం మున్సిపల్ కమిషనర్ ఎస్. మనోహర్ శనివారం హెడ్ వాటర్ వర్క్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా రిజిస్టర్ల నిర్వహణను పరిశీలించి, వాటిని సక్రమంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. అలాగే రెండు ఎస్ఎస్ ట్యాంకులలోని నీటి మట్టాలను తనిఖీ చేసి, రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని పట్టణంలో నిరంతర నీటి సరఫరా కోసం తగిన నీటి మట్టాలను కచ్చితంగా నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా సమ్మర్‌లో నీటి సమస్యలు లేకుండా ఉండేందుకు మోటార్లు అన్ని ఫుల్ కెపాసిటీతో పనిచేస్తూ ఎస్ఎస్ ట్యాంకులు సమయానికి రీఫిల్ అవుతున్న ప్రక్రియను కమిషనర్ స్వయంగా పరిశీలించారు. బ్యాక్‌వాష్ వాటర్ డ్రెయిన్ వల్ల సమీప ప్రైవేట్ భూములలోకి నీటి లీకేజీ జరుగుతున్నందున, ఆ డ్రెయిన్ పునర్నిర్మాణానికి తక్షణమే ఎస్టిమేట్ సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (డిఈఈ), అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఈ) మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు

# తెలుగుదేశం పార్టీ అభిరుద్ధే ధ్యేయంగా పనిచేసిన నరసింహ యాదవ్

● కార్యకర్త నుండి రాష్ట్ర నాయకుడిగా ఎదిగిన పార్టీ సేవకుడు నరసింహ యాదవ్ ● అన్న ఎన్టీఆర్ ను ఆదర్శంగా మూడు తరాలనాయకులతో పని చేసిన నాయకుడు ● నేడువాడవాడలా పార్టీ ఆవిర్భావ దినోత్సవం





**తిరుపతి,మార్చి 28 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు అన్న నందమూరి తారకరామారావు ఆశయ సాధన తో అన్న ఎన్టీఆర్ ను ఆదర్శంగా తీసుకొని పార్టీ బలోపేతానికి కృషి చేసిన బడుగు బలహీన వర్గాల నాయకులు జి.నరసింహ యాదవ్. సాధారణ కార్యకర్త నుంచి అంచలంచెలుగా ఎదిగి నేడు యాదవ కార్పొరేషన్ చైర్మన్ గా ఉన్న నరసింహ యాదవ్ తెలుగుదేశం పార్టీలో ఎన్నో ఒడిదుడుకులకు తట్టుకొని సేవ సేవలందించారు. 1982 నుంచి 2026 వరకు ఎన్నో బెదిరింపులు, అవమానాలు భరించి మొక్కుబోని ఆశయసాదనతో తెలుగుదేశం పార్టీ ని వాడవాడలా విస్తరింపజేశారు. తన తండ్రి కదిరప్ప యాదవ్ తో కలిసి పార్టీ అవిర్భావం లో సాధారణ కార్యకర్త నుంచి నగర కమిటీ,జిల్లా కమిటీ,రాష్ట్ర బీసీ సెల్, తిరుపతి మార్కెట్ కమిటీ, తిరుపతి తుడా చైర్మన్,రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ ఇలా అనేక పదవులను చేపట్టి పార్టీని ఎంతో అభివృద్ధి చేశారు. అన్న ఎన్టీఆర్ ను ఆదర్శంగా తీసుకొని పార్టీలో చేరడమైనది.అన్న తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పార్టీని ఎంతగానో బలోపేతం చేశారు. ప్రస్తుతం యువ నాయకులు నారా లోకేష్ ను ఆదర్శంగా తీసుకొని పార్టీలో అనేక అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేస్తున్నారు.అలా మూడు తరాల వారితో కలిసి పనిచేసిన అనుభవం గొల్లనరసింహ యాదవ్ ది, రాయలసీమలోనే తెగులు దేశం పార్టిలో ఉన్న బీసీలలోనే జి.నరసింహ యాదవ్ ఒక నాయకుడుగా చలామని అవుతున్నాడు.తిరుపతి పార్లమెంట్ పార్టీ అధ్యక్షులుగా సుమారు 6 సంవత్సరములు,ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో పార్టీ క్యాడర్ ను సమన్వయం చేస్తూ,పార్టీ బలోపేతానికి అనేక కార్యక్రమాలు నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.వర్గాలకు అతీతంగా, ప్రతి నియోజకవర్గంలో తెలుగుదేశం నాయకులను,క్యాడర్ ను,కలుపుకొని పనిచేశారు. ముఖ్యంగా నారా చంద్రబాబు నాయుడుకి నమ్మిన బంటుగా తాను ఏది చెబితే అది చేసే వ్యక్తిగా,తన కుటుంబ సభ్యుడిగా ఉంటూ చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు పార్టీ కోసం అహర్నిశలు కృషి చేశారు. అదేవిధంగా నారా చంద్రబాబు నాయుడు గారి కుటుంబం తో నరసింహ యాదవ్ కుటుంబానికి మొదటి నుంచి అనుబంధం ఉంది.పార్టీ అవిర్భావం నుండి పార్టీ కోసం పనిచేసిన ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని అతి కొద్ది మంది నాయకులలో నరసింహ యాదవ్ ఒకరు. ఏనాడు పదవుల కోసం కానీ,పార్టీ పై అసంతృప్తి,లేదా పార్టీపై అలిగిన నాయకుడు కాదు, చంద్రబాబు నాయుడు ఆదేశం సారం తాను పార్టీకి వెన్నుతునగా నిలిచి పనిచేశారు.నేడు నియోజకవర్గంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు.

# ఆరోగ్యశ్రీ సేవలు అధ్వాన్నం


● పేదల ఆరోగ్యంతో చెలగాటం ● రూ.3వేల కోట్ల బకాయిలు సత్వరమే చెల్లించాలి ● సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య



**అమరావతి:,మార్చి 28 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకం దారుణ స్థితికి చేరుకుందని, పేదల ప్రాణాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఏప్రిల్ 1 నుంచి ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేయాలని నెట్‌వర్క్ ఆస్పత్రుల అసోసియేషన్ (ఆశ) తీసుకున్న నిర్ణయం అత్యంత ఆందోళనకరమని తెలిపారు. దాదాపు రూ.3వేల కోట్ల బకాయిలను చెల్లించకుండా చంద్రబాబు ప్రభుత్వం కాలయాపన చేస్తోందన్నారు. బకాయిల చెల్లింపుల కోసం ఆస్పత్రులు పలుమార్లు ప్రభుత్వాన్ని విన్నవించినప్పటికీ స్పందన లేకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేసి కార్పొరేట్ బీమా కంపెనీలకు లాభం చేకూర్చే దిశగా ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందన్నారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటివరకు ఎన్నడూ లేని విధంగా బకాయిల కోసం ఆస్పత్రులు హైకోర్టును ఆశ్రయించాల్సిన పరిస్థితి రావడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సకాలంలో బిల్లులు చెల్లించకపోవడం వల్ల నెట్‌వర్క్ ఆస్పత్రులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ఆస్పత్రులకు వెళ్లిన పేద రోగులను తిరస్కరించి వెనక్కు పంపిస్తున్న దయనీయ పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రూ.3వేల కోట్ల బకాయిలను విడుదల చేయాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. బీమా కంపెనీల ఎంపిక కోసం టెండర్లు పిలవడాన్ని సీపీఐతో పాటు ప్రజా సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. ప్రస్తుత వైద్య ఖర్చులకు అనుగుణంగా ప్రొసీజర్ రేట్లు పెంచాలని ఆస్పత్రుల యజమానులు చేస్తున్న డిమాండ్లు సముచితమని అభిప్రాయపడ్డారు. వైద్యశాఖ అధికారులతో చర్చలు జరిపినప్పటికీ బకాయిల చెల్లింపుపై స్పష్టమైన హామీ ఇవ్వకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని సూచిస్తోందన్నారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని బీమా విధానంగా మార్చడం ద్వారా పేదల వైద్యాన్ని వ్యాపారంగా మలచాలనే ప్రయత్నం కొనసాగుతోందన్నారు. ఏప్రిల్ 1లోగా బకాయిలు చెల్లించకపోతే, రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు తప్పవని, దాంతో పేదల వైద్య పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారుతుందని హెచ్చరించారు. పేదల ప్రాణాలతో ఆటలాడటం మానుకుని, తక్షణమే ఆరోగ్యశ్రీ వ్యవస్థను గాడిలో పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆరోగ్యశ్రీ కార్డు ఉన్నప్పటికీ ఆస్పత్రుల్లో బెడ్లు లేవని చెప్పి రోగులను తిరస్కరిస్తున్న పరిస్థితులపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తెలిపారు. బీమా విధానం అమలు ద్వారా ప్రైవేట్ సంస్థల దయాదాక్షిణ్యాలపై పేదల ప్రాణాలను ఆధారపరచే పరిస్థితి తీసుకురావడం ప్రమాదకరమని, తక్షణమే దానిని విరమించాలన్నారు, నెట్ వర్క్ ఆస్పత్రులకు బకాయి పడిన రూ.3వేల కోట్లను చెల్లించి, ఆరోగ్యశ్రీ సేవలు సక్రమంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మునేరు తీరం ఖాళీ.. తెలంగాణకు తరలిపోతున్న ఇసుక సంపద...

–ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతమైన వత్సవాయి నుండి భారీగా తరలింపు



**పెనుగంచిప్రోలు, వత్సవాయి, మార్చి 28 (వార్తాప్రభ) :** వత్సవాయి మండలం నుంచి తెలంగాణకు జరుగుతున్న ఇసుక అక్రమ రవాణా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. స్థానిక నదీ పర్వలాల్ ప్రాంతశీ అయిన మునేరు నుండి యథేచ్ఛగా ఇసుకను తరలిస్తూ, అక్రమార్కులు కోట్లు గడిస్తున్నారు.

**పగలు నిఘా.. రాత్రి యాత్ర:** గత కొద్ది రోజులుగా వత్సవాయి మండలం, ముఖ్యంగా లింగాల, పెనుగంచిప్రోలు సరిహద్దుల గుండా ప్రతిరోజూ వందలాది ఇసుక లారీలు, ట్రాక్టర్లు తెలంగాణకు తరలిపోతున్నాయి. పగటిపూట కొంతమేర తనిఖీలు ఉన్నా, చీకటి పడితే చాలు ఈ రవాణా ఊపందుకుంటుంది. అధికారిక అనుమతులు (పర్మిట్లు) లేకుండానే, 'పొరుగు' రాష్ట్రానికి ఇసుకను తరలిస్తూ భారీగా లాభపడుతున్నారు.

**సిండికేట్‌గా అవతారమెత్తిన స్మగ్లర్లు:** ఈ అక్రమ రవాణా వెనుక పెద్ద ఎత్తున పొలిటికల్, మాఫియా సిండికేట్ పనిచేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. కొందరు అధికారులు, రాజకీయ నాయకుల అండదండలతోనే ఈ 'దందా' నిరాటంకంగా సాగుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తనిఖీ కేంద్రాలు (చెక్‌పోస్టులు) కేవలం నామమాత్రంగానే ఉన్నాయని, 'కళ్ళుప్పిన' అధికారుల వల్లే ఇసుక సులభంగా సరిహద్దులు దాటుతోందని విమర్శలు వస్తున్నాయి.?

**నదీ పరివాహక ప్రాంతాల విధ్వంసం:** ఈ అక్రమ తవ్వకాల వల్ల కృష్ణా నది పరివాహక ప్రాంతాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. యంత్రాలతో యథేచ్ఛగా ఇసుకను తవ్వడం వల్ల భూగర్భ జలమట్టం పడిపోవడమే కాకుండా, నది సహజ స్వరూపం మారిపోతోంది. ఇది రాబోయే రోజుల్లో తీవ్రమైన పర్యావరణ సమస్యలకు దారితీసే ప్రమాదం ఉంది.

**నెలకొన్న ఇసుక కొరత -- పెరిగిన ధరలు:** ఏపీలో ఇసుక దొరక్క భవన నిర్మాణ కార్మికులు, సామాన్యులు ఇబ్బందులు పడుతుంటే, ఇక్కడి నుంచి తెలంగాణకు మాత్రం అక్రమంగా తరలిపోవడంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. స్థానికంగా ఇసుక ధరలు ఆకాశాన్నంటుతుండగా, అక్రమార్కులు మాత్రం తెలంగాణలో రెట్టింపు ధరకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

**తక్షణ చర్యలు అవసరం:** వత్సవాయి మీదుగా తెలంగాణకు సాగుతున్న ఈ అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలంటే, సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద కఠినమైన నిఘా అవసరం. అలాగే, అక్రమ తవ్వకాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, ఈ 'దందా'కు సహకరిస్తున్న అధికారులపై కూడా విచారణ జరిపించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, రాష్ట్ర సంపదను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# వైభవపేతంగా ప్రారంభమైన శ్రీ సత్యమ్మ అమ్మవారి జాతర



**నందిగామ,మార్చి 28 (వార్తాప్రభ) :** అమ్మలుగన్న అమ్మ శ్రీ సత్యమ్మ తల్లి జాతర శనివారం నుండి ఐదు రోజులపాటు ఘనంగా నిర్వహించబడతాయని ఆలయ ఈవో పీవీకే సీతారావమ్మ తెలిపారు. అందులో మొదటి రోజైన శనివారం మండల పరిధిలోని అంబారుపేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారి ఆలయ జాతర మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ఈవో పీవీకే సీతారావమ్మ ఆలయ కమిటీ చైర్మన్ మంచాల మాధవరావు ధర్మకర్తల మండలి సభ్యుల పర్యవేక్షణలో ఆలయ అర్చక స్వాములు నందిగామ సుబ్బారావు శర్మ,బాల కోటేశ్వర శర్మల ఆధ్వర్యంలో తెల్లవారు జామున అమ్మవారికి సుప్రభాత సేవ, స్నాపన, గణపతి పూజ పుణ్యాహవాచనం రక్షా కంకర ధారణ,కలశ స్థాపన,రుద్ర చండీ హోమాధి క్రతువులు, కుంకుమార్చన పూజలు వేదోక్తంగా జరిగాయి.సత్తమ్మ తల్లి అమ్మవారు రజిత కవచలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది.రాత్రి శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారికి విశేషార్చనలు,నీరాజనం, మంత్రపుష్ప పూజలు తీర్థప్రసాద వినియోగం జరిగింది.ఈ జాతర మహోత్సవాల్లో పలు గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో అమ్మవారి భక్తులు విరివిగా పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వర్మీకంపోస్టింగ్ పై అవగాహన



**కాకినాడ,మార్చి 28 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా కాకినాడ నగరాన్ని స్వేచ్ఛ కాకినాడ గా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నట్లు నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి.సత్యనారాయణ తెలిపారు.శనివారం నిర్వహించిన సాస కార్యక్రమంలో భాగంగా నగరంలోని సిద్ధార్థనగర్ పార్కు వద్ద సిద్ధార్థనగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి ఉపయోగించి వర్మీకంపోస్టు తయారీ విధానంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సిద్ధార్థనగర్ కాలనీని కాకినాడలో రోల్ మోడల్ కాలనీగా అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. నగరంలోని ప్రతి ఇంటికి వర్మీకంపోస్టింగ్‌పై అవగాహన కల్పించేందుకు డ్వాక్రా సంఘాల సభ్యుల ద్వారా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఇంటి వద్దనే చెత్త నిర్వహణ చేయడం ద్వారా పరిశుభ్రతతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదం అవుతుందని వివరించారు.అనంతరం పార్కులో కమిషనర్ మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ దుర్గారావు,సిద్ధార్థనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు తోట సుబ్రహ్మణ్యం, కార్యదర్శి రాజా, జాయింట్ సెక్రటరీలు సత్తిరవి రెడ్డి,వెంకటేష్, సభ్యులు సలాది సత్యనారాయణ, రంగారావు, సుబ్బారావు,మూర్తి, మదన్ గోపాల్, వెంకట్రావు,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఆధ్వర్యంలో "స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర"



**నందిగామ,మార్చి 28 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర" (స స) జీరో వేస్ట్ ఇన్స్టిట్యూషన్స్ కార్యక్రమంలో భాగంగా నందిగామ పురపాలక సంఘ ప్రత్యేక అధికారి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి పోసి రెడ్డి మరియు మునిసిపల్ కమిషనర్ లోవరాజు లు పట్టణములోని కాకతీయ స్కూల్ మరియు బి.సి హాస్టల్ నందు నిర్వహించారు.ఈ సందర్భంగా పోసిరెడ్డి మాట్లాడుతూ పాఠశాలల్లో పిల్లలకు పారిశుధ్యం, వ్యర్థాల నిర్వహణపై విస్తృత అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమం ముఖ్యంగా విద్యార్థులను పర్యావరణ పరిరక్షకులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకోవాలని తెలిపారు. అంతేకాకుండా స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర (స స) రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెల మూడవ శనివారాన్ని "స్వచ్ఛాంధ్ర దినోత్సవం"గా నిర్వహిస్తు పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించడం జరిగినది. కాకతీయ స్కూల్ మరియు బి.సి హాస్టల్ నందు పర్యావరణ పెంపుదల కొరకు మొక్కలను నాటి విద్యార్థుల చేత "స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర" (స స) జీరో వేస్ట్ ఇన్స్టిట్యూషన్స్ పై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యార్థులకు తడి పొడి మరియు ప్రమాదకర చెత్తను వేరు చేయాల్సిన అవసరాన్ని వివరించారు. గ్రీన్, బ్లూ, రెడ్ మరియు బ్లాక్ బిన్ ల వినియోగంపై కూడా అవగాహన కల్పించారు. అనంతరం తడి–పొడి మరియు ప్రమాదకర చెత్త పై అవగాహనా కొరకు వ్యాస రచన పోటీలను నిర్వహించి మేరిట్ సర్టిఫికేట్లను అందజేశారు.ఈ కార్యక్రమములో శానిటరీ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్ మరియు సచివాలయ సిబ్బంది, స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.

# శ్రీ వేంకటేశ్వరునికి మొక్కుబడుల చెల్లింపు...





**గుడ్లవల్లేరు,మార్చి 28 (వార్తాప్రభ) :** మండలంలోని డోకిపర్రు శ్రీ భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించు కునేందుకు అధికసంఖ్యలో విచ్చేసిన భక్తులతో శనివారం స్వామివారి సన్నిధిలో తాకిడి అధికమైంది. భక్తులు తమ తమ మొక్కుబడులను భక్తి ప్రపత్తులతో తీర్చుకున్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు వేలాది మందికి అన్నసమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ధర్మకర్తలు కె.బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి ఆర్థికసాయంతో జరిగిందని నిర్వాహకులు తెలిపారు. వేలాది మంది భక్తులు అన్న ప్రసాదాల్ని స్వీకరించారన్నారు. తొలుత స్వామివారికి విశేషాభిషాకాలతో పాటు ప్రత్యేక పూజల్ని వేద పండితులు చేపట్టారు. స్వామివారు సర్వ పుష్పాలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తీర్ధ ప్రసాదాల్ని స్వీకరించారు.

# స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ



**కృత్తివెన్ను,మార్చి 28 (వార్తాప్రభ) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లిపాలెం నందు శనివారం స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయడం జరిగింది .రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్య ప్రకాష్ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులచే స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కూడా స్వచ్ఛత పాటించాలని, పాఠశాల ఆవరణను అలాగే గృహ పరిసరాలను మనం ఎప్పుడూ కూడా పరిశుభ్రంగా ఉంచుకో వాళ్లని ప్లాస్టిక్ వాడకం వల్ల అనేక అనర్థాలు కలుగుతాయని,పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ ను నిషేధించాలని ఆయన కోరారు.





గాజువాక నియోజకవర్గం, కైలాస నగర్ గ్రామంలో ఇంటింటికి బీసీ చైతన్యం కార్యక్రమం ద్వారా కరపత్రం పంపిణీ చేస్తూ ప్రజల యొక్క మద్దతు తెలియజేయవలసిందిగా కోరుతూ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు అల్లు రమణ, విశాఖ జిల్లా నాయకులు పల్లా వెంకట అప్పారావు కరపత్రాల పంపిణీ
–గాజువాక,మార్చి 28 (వార్తాప్రభ) :

# స్టేట్ ఫస్ట్ ర్యాంక్ లతో కొమ్మారెడ్డి ప్రభంజనం..



**కృత్తివెన్ను,మార్చి 28 (వార్తాప్రభ) :** రాజమండ్రి ఎడ్యుకేషన్ స్పెషల్ రాజమండ్రి వారు డిసెంబర్ 2025 లో గోదావరి హిందీ టాలెంట్ టెస్ట్ ను తరగతుల వారీగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం జరిగింది. ఈ టాలెంట్ టెస్ట్ నందు మా కొమ్మారెడ్డి విద్యార్థులు తరగతుల వారీగా రాష్ట్ర స్థాయి లో ప్రథమ స్థానాలు సాధించి ప్రభంజనం సృష్టించారు. ఈ ఫలితాలను ని 27 సాయంత్రం విడుదల చేయడం జరిగింది.

**హిందీ టాలెంట్ టెస్ట్ నందు తరగతుల వారీగా రాష్ట్ర స్థాయి ప్రథమ స్థానాలు సాధించిన విద్యార్థులు :** జె. జె. కె. యల్. జయశ్రీ (5 తరగతి) -- 5 వ తరగతి విభాగంలో – రాష్ట్ర స్థాయి ప్రథమ స్థానం కె. పుష్యమి శ్రీ (5 తరగతి) -- 5 వ తరగతి విభాగంలో – రాష్ట్ర స్థాయి ప్రథమ స్థానం యస్.కె. అఫ్సా పర్విన్ (7వ తరగతి) -- 7 వ తరగతి విభాగంలో – రాష్ట్ర స్థాయి ప్రథమ స్థానం యం.యల్.యస్.యన్.స్వప్నిక (10 వ తరగతి) – 10 వ తరగతి విభాగంలో – రాష్ట్ర స్థాయి ప్రథమ స్థానం అలాగే రాజమండ్రి ఎడ్యుకేషన్ స్పెషల్, రాజమండ్రి వారు డిసెంబర్ 2025 లో రామాయణ హిందీ టాలెంట్ టెస్ట్ ను తరగతుల వారీగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం జరిగింది. ఈ టాలెంట్ టెస్ట్ నందు కుడా మా కొమ్మారెడ్డి విద్యార్థులు తరగతుల వారీగా రాష్ట్ర స్థాయి లో ద్వితీయ స్థానాలు సాధించి ప్రభంజనం సృష్టించారు.

**రామాయణ టాలెంట్ టెస్ట్ నందు తరగతుల వారీగా రాష్ట్ర స్థాయి ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులు :** కె. హేమార్ష్ (4 వ తరగతి) -- 4 వ తరగతి విభాగంలో – రాష్ట్ర స్థాయి ద్వితీయ స్థానం ఎ. లక్ష్మి సంహిత (9 వ తరగతి) – 9 వ తరగతి విభాగంలో – రాష్ట్ర స్థాయి ద్వితీయ స్థానం ఇంతటి అద్భుత ప్రతిభ కనబరచిన విద్యార్థులను స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ , స్కూల్ సెక్రెటరీ మరియు కరెస్పాండెంట్ కె. యస్. వి. జి. శోభ కొమ్మారెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ కొమ్మారెడ్డి చైతన్య డైరెక్టర్ ఢ వైస్ ప్రిన్సిపాల్ కొమ్మారెడ్డి హరణి , స్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఎన్.శ్రీనివాసరావు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

# 25 వ హనుమజ్జయంతి ఉత్సవాలకు వైభవంగా రాటా ప్రతిష్ఠ



**హనుమాన్ జంక్షన్,మార్చి 28 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం మే నెల 7 వ తేదీ నుండి 12 వ తేదీ వరకు జరగనున్న 25 వ హనుమజ్జయంతి మహోత్సవాలకు సంబంధించి శనివారం ఉదయం రాటా ఏర్పాటు చేశారు. దేవాలయ ప్రధాన అర్చకులు ఈ కార్యక్రమాన్ని వైనవంగా నిర్వహించారు. ముందుగా ఆలయ చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఇఓ పితాని తారకేశ్వరరావు,కమిటీ సభ్యులు అక్కపోలు సునీత,మూల్పూరి గోపి, పాబోలు లక్ష్మీ,కొక్కిరపాటి రామచంద్రయ్య,కమ్మిలి లక్ష్మీ దుర్గ, స్థానిక ప్రముఖులు వడ్డి వాసవీ దేవి,వడ్డి రాము,తాడి రంగారావు,తోట వేంకటేశ్వరరావు,దేవాలయ మాజీ చైర్మన్లు కొండేటి కనకదుర్గా రావు,పావులూరి రామారావు,తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188